# వాలీబాల్ లో సత్తా చాటిన జాజాపూర్ విద్యార్థులు



**నారాయణపేట సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట మినీ స్టేడియంలో జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలు నిర్వ హించారు.ఈ వాలీబాల్ పోటీలలో ఉమ్మడి జిల్లాకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ విద్యార్థులు ఎంపికైనారనీ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు భారతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతు చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో ముఖ్యం. క్రీడల వల్ల శారీర క దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ పెరుగు తాయన్నారు. మన పాఠశా ల విద్యార్థులు జిల్లా స్థాయి లో అద్భుత ప్రతిభ కనబ రచి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించి రాష్ట్ర స్థాయికి వెళ్లాలని పట్టుదలతో కృషి చేయా లని అన్నారు.ఉమ్మడి జిల్లా కుఎంపికైన వారిలో కాట్రె కిరణ్ కుమార్ అండ ర్ 17 (బాలురు)త్రివేణి అండర్ 17 (బాలికలు)నీలి సాయి కిషోర్ అండర్ 14 (బాలురు)బి.చరణ్ అండర్ 14 (బాలురు)విద్యార్థులు ఉన్నారు. ఉమ్మడి జిల్లాకు ఎంపికై నందుకు గ్రామ సర్పంచ్ కే సంగీత ఉపసర్పంచ్ లక్ష్మ ణ్, ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ గొడుగు నర్సింలుప్రత్యేకంగా అభి నందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యా య బృందం భాను ప్రకాష్ లక్ష్మణ్ మధుసూదన్ ప్రతాప్ నిర్మల శశిరేఖ మంగళ విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీపై స్పష్టత ఇవ్వాలి

**ఊర్కొండ న్యూస్ 29వుదయం ప్రతినిధి**



పీఏసీఎస్ సభ్యులకే పరిమితం చేస్తే ప్రభుత్వ ఉత్తర్వులు, జీవో, సర్క్యులర్ కాపీలు చూపించాలి: MRPS మండల ఉపాధ్యక్షుడు పోలే యాదయ్య

ఊర్కొండ: మండలంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీపై రైతుల్లో నెలకొన్న గందరగోళానికి వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ అధికారులు స్పష్టత ఇవ్వాలని MRPS మండల ఉపాధ్యక్షుడు పోలే యాదయ్య డిమాండ్ చేశారు.

రైతులు పాస్‌బుక్కులు తీసుకుని సబ్సిడీ వేరుశనగ విత్తనాల కోసం వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తే, "విత్తనాల పంపిణీతో మాకు సంబంధం లేదు.. పీఏసీఎస్ వారికే సంబంధం" అని చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. విత్తనాల పంపిణీ పీఏసీఎస్ పరిధిలోనే ఉంటే, పీఏసీఎస్ కార్యాలయం వద్ద "పీఏసీఎస్ సభ్యులకు మాత్రమే సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తాము" అని స్పష్టంగా ప్రకటన చేయాలని అన్నారు.అయితే వ్యవసాయ కార్యాలయంలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి దీప్తి ఫొటోతో రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీపై పత్రికల్లో ప్రకటన ఎందుకు విడుదల చేశారో అధికారులు సమాధానం చెప్పాలని పోలే యాదయ్య ప్రశ్నించారు.

**పీఏసీఎస్ సభ్యులకే ఎందుకు ప్రాధాన్యం?**

పీఏసీఎస్ సభ్యులకే సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీలో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారని ఆయన తెలిపారు. పీఏసీఎస్ సభ్యుడు సబ్సిడీ విత్తనాలను తీసుకుని వాటిని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించకుండా నిజంగా పంట సాగు చేస్తున్నాడా? అనే విషయాన్ని ఎవరు పరిశీలిస్తారని ప్రశ్నించారు. అలా జరిగితే దానికి పీఏసీఎస్ బాధ్యత తీసుకుంటుందా అని నిలదీశారు.

వరి విత్తనాలు, కందులు, పెసర్లు, మినుములు తదితర పంటల విత్తనాల కోసం పీఏసీఎస్ సభ్యత్వం తప్పనిసరి కాదని, వేరుశనగ విత్తనాల విషయంలో మాత్రమే పీఏసీఎస్ సభ్యత్వానికి ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వానికి పీఏసీఎస్ సభ్యులే పన్నులు కడుతున్నారా?**

రాష్ట్రంలో పీఏసీఎస్ సభ్యులు మాత్రమే ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారా? ఇతర రైతులు, ప్రజలు పన్నులు చెల్లించడం లేదా? అని పోలే యాదయ్య ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ప్రజలందరి కోసం అమలు చేస్తున్నప్పుడు, పంట సాగు చేస్తున్న అర్హులైన రైతులకు సబ్సిడీ విత్తనాలు అందేలా చూడాలని కోరారు. ఒకవేళ పీఏసీఎస్ సభ్యులకు మాత్రమే విత్తనాలు ఇస్తామని ప్రభుత్వం నిర్ణయించి ఉంటే, ఆ విషయాన్ని బహిరంగంగా ప్రకటించాలని అన్నారు.

**ప్రభుత్వ ఉత్తర్వులు, జీవో కాపీలు చూపించాలి**

"పంట సాగు చేస్తున్న రైతులకు కాకుండా పీఏసీఎస్ సభ్యులకు మాత్రమే సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలి" అని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, జీవోలేదా సర్క్యులర్ ఉంటే వాటి కాపీలను ప్రజలకు చూపించాలని పోలే యాదయ్య డిమాండ్ చేశారు.అందరికీ సబ్సిడీ విత్తనాలు అందిస్తామని వ్యవసాయ శాఖ తరపున ప్రకటనలు ఇచ్చి, రైతులు విత్తనాల కోసం కార్యాలయానికి వస్తే "మాకు సంబంధం లేదు.. పీఏసీఎస్‌కు సంబంధం" అని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

మండల వ్యవసాయ విస్తరణ అధికారి పీఏసీఎస్ సభ్యులకు మాత్రమే అధికార ప్రతినిధినా? లేక మండలంలోని అర్హులైన రైతులందరికీ వ్యవసాయ శాఖ తరపున సేవలు అందించాల్సిన బాధ్యత ఉందా? అనే విషయంపై అధికారులు సమాధానం ఇవ్వాలని అన్నారు.ఊర్కొండ మండలంలోని రైతుల తరపున సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ విధానం, అర్హత, పీఏసీఎస్ సభ్యత్వం అవసరం, కేటాయింపు, పంపిణీపై పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించాలని MRPS మండల ఉపాధ్యక్షుడు పోలే యాదయ్య డిమాండ్ చేశారు.

# సిద్దిపేటలో తొలిసారిగా భారీ క్రైస్తవ పుస్తక ప్రదర్శన

**అక్టోబర్ 1 నుంచి 5 వరకు శ్రీ శక్తి గార్డెన్స్‌లో నిర్వహణ**

**సిద్దిపేట, సెప్టెంబర్ 29 (వుదయం బ్యూరో)**




ఆధ్యాత్మిక సాహిత్యాన్ని ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో చెన్నైకి చెందిన 'లేమెన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ ఇంటర్నేషనల్' సంస్థకు చెందిన సాహిత్య విభాగం "బ్యూటిఫుల్ బుక్స్" ఆధ్వర్యంలో సిద్దిపేటలో తొలిసారిగా భారీ స్థాయిలో క్రైస్తవ పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శన 2026 అక్టోబర్ 1వ తేదీ గురువారం నుండి అక్టోబర్ 5వ తేదీ సోమవారం వరకు సిద్దిపేట నూతన బస్సు నిలయం ఎదురుగా ఉన్న శ్రీ శక్తి గార్డెన్స్‌లో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో వివిధ రకాల పరిశుద్ధ గ్రంథాలు (బైబిళ్లు), ఆధ్యాత్మిక పుస్తకాలు, సాహిత్య గ్రంథాలు, గోడలపై ప్రదర్శించుకునే దైవ వాక్యాలు, క్రైస్తవ విశ్వాసానికి సంబంధించిన అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని, సందర్శకులు తమకు నచ్చిన పుస్తకాలను పరిశీలించి కొనుగోలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక జీవితం, కుటుంబ విలువలు, యువతకు మార్గదర్శకత్వం, పిల్లల ఆధ్యాత్మిక వికాసం తదితర అంశాలకు సంబంధించిన విభిన్నమైన సాహిత్యం ఈ ప్రదర్శనలో కొలువుదీరనుందని వివరించారు. దేశంలోని అనేక ప్రధాన ప్రాంతాల్లో ఇటువంటి ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో సిద్దిపేటలో మొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కావున సిద్దిపేట జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, కుటుంబ సభ్యులు, యువత, విద్యార్థులు, ఆధ్యాత్మిక సాహిత్యాభిలాషులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సదాశివపేటలో ఘనంగా 'వరల్డ్ హార్ట్ డే'





- **నిర్మల జగ్గారెడ్డి నేతృత్వంలో భారీ సైకిల్ ర్యాలీ**
- **బసవ సేవా సదన్‌లో ఎస్పీ పరితోష్ పంకజ్ చేతుల మీదుగా కేక్ కటింగ్**
- **బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం – ఉచితంగా '2D ఎకో' పరీక్షలు**

**సదాశివపేట:**

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలో బాలాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె ఆరోగ్యంపై అవగాహన సైకిల్ ర్యాలీ, ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.

**ఐబీ నుంచి గాంధీ చౌక్ వరకు సైకిల్ ర్యాలీ:**

స్థానిక ఐబీ (IB) నుండి గాంధీ చౌక్ వరకు చేపట్టిన సైకిల్ ర్యాలీకి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి ముందుండి నాయకత్వం వహించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేశారు. ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ శివాజీ, సి ఐ వెంకటేష్, కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్యకర్తలతో పాటు బాలాజీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శైలజ మరియు 100 మందికి పైగా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాయామంతోనే గుండె పదిలం: ఎస్పీ పరితోష్ పంకజ్ (IPS)పట్టణంలోని బసవ సేవా సదన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోజువారీ వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలితోనే గుండెను పదిలంగా కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. 'రూల్ ఆఫ్ 10' పాటించండి: డాక్టర్ శ్రీధర్యువత సైతం గుండె సమస్యల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ 'రూల్ ఆఫ్ 10' పాటించాలని డాక్టర్ శ్రీధర్ సూచించారు: రోజూ 10,000 అడుగులు నడవాలి 10 నిమిషాలు ఎండలో గడపాలి 10 నిమిషాలు యోగా లేదా ధ్యానం చేయాలి సమతుల్య ఆహారాన్ని మితంగా తీసుకోవాలి

**ఈ నెలంతా ఉచిత 2D ఎకో:**

బసవ సేవా సదన్ శిబిరంలో ప్రజలకు బీపీ, ఈసీజీ, షుగర్ పరీక్షలు ఉచితంగా చేశారు. ఇక్కడ స్లిప్పులు తీసుకున్న వారికి ఈ నెల మొత్తం ఉచితంగా 2D ఎకో (2D Echo) పరీక్షలు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.










# గద్వాల డిపోలో 'బస్సు' హోరు!

**గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్తా చాటుతాం.. ఎంప్లాయిస్ యూనియన్ ధీమా**

**371 ఓట్లపై గురి.. గత విజయాలే అండగా ప్రచారం ముమ్మరం**

**గద్వాల సెప్టెంబర్ 29 (వుదయం బ్యూరో)**

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల వేడి గద్వాల డిపోను తాకింది. ప్రచారంలో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయిస్ యూనియన్ దూకుడు పెంచింది. కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతున్న తమ సంఘానికే ఈసారి కూడా కార్మికులు అండగా నిలుస్తారని యూనియన్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. అక్టోబర్ 9న జరగనున్న ఎన్నికల్లో 371 మంది ఓటర్లు 'బస్సు' గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. బాబు, ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ఆధ్వర్యంలో గద్వాల డిపోలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. యూనియన్ డిపో అధ్యక్షుడు గాల్ రెడ్డి, కార్యదర్శి గిరిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరమేశ్వరయ్య మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం నిరంతరం పోరాడుతోందన్నారు.

**గెలుపు చరిత్ర.. అదే ధీమా**

గద్వాల ఆర్టీసీ డిపో స్థాపించినప్పటి నుంచి రెండేళ్లకోసారి జరుగుతున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఒక్కసారి మినహా మిగతా ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్‌కు కార్మికుల మద్దతు లభించిందని నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా అదే ఆదరణ కొనసాగుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు ఎదురైన ప్రతిసారీ వాటి పరిష్కారం కోసం యాజమాన్యంతో చర్చలు, అవసరమైన సందర్భాల్లో పోరాటాలు నిర్వహిస్తూ వచ్చామని పేర్కొన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణలో రాజీ పడకుండా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.371 ఓట్లే లక్ష్యం గద్వాల డిపోలో ఈసారి 371 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి ఓటు కీలకమైన నేపథ్యంలో 'బస్సు' గుర్తుకు ఓటు వేసి ఎంప్లాయిస్ యూనియన్‌కు బలమైన తీర్పు ఇవ్వాలని నాయకులు కోరారు. గతంలో డిపో కార్మికులు తమకు అందించిన మద్దతే తమకు ప్రధాన బలమని పేర్కొన్న నాయకులు.. ఈ ఎన్నికల్లోనూ కార్మికుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. గద్వాల డిపోలో 'బస్సు' జోరు కొనసాగుతుందని, ఎంప్లాయిస్ యూనియన్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని గాల్ రెడ్డి, గిరిరాజ్, పరమేశ్వరయ్య ధీమా వ్యక్తం చేశారు.

## శతసహస్రలక్షజపయజ్ఞంలో

# పాల్గొన్న ఎమ్మెల్యేలు



**ఝరాసంగం సెప్టెంబర్:28(వుదయం ప్రతినిధి)**

సోమవారం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో లోకకల్యాణం,రైతుల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో,నిర్వహించిన శతసహస్ర లక్షజపయజ్ఞం లో,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు.గారు,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి.గారు,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ మాజీ చైర్మన్ శ్రీ శివకుమార్.గారు,పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యేలు, మాట్లాడుతూ 'సన్మార్గంలో నడుద్దాం! ప్రతి ఒక్కరు ఇతరులకు హానికల్గించకుండా, ధర్మం మార్గంలో నడవాలని,గురువులుచూపిన సన్మార్గాన్ని అనుసరించాలని పిలుపునివ్వడం జరిగింది.అర్చకులు ఎమ్మెల్యేలకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం,మహామంగళహారతి ఇచ్చారు.ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగారి మహారాజ్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్, స్థానిక నాయకులు,ఎమ్మెల్యేలతో కలిసి లక్ష జపయజ్ఞంలో పాల్గొన్నారు. ఉత్సవకమిటి సభ్యులు ,వచ్చిన అతిథులు ఎమ్మెల్యేల,లను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమం లో మాజీమార్కెట్ కమిటీచైర్మన్ గుండప్ప,కేతికిసంగమేశ్వర ఆలయ మాజి చైర్మన్ నీలా వెంకటేశం,ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులువెంకటేశం,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కౌన్సిలర్ సుజిత విగ్నేశ్వర్,గ్రామసర్పంచ్ రాజు&వార్డ్ మెంబెర్,సర్పంచ్ సోహెల్, మొగులయ్య,శశివర్ధన్ రెడ్డి,పాటు స్థానికులు ,భక్తులు,పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం..

# అచ్చంపేట శ్రీమంతుడు సారె రాజు

**అచ్చంపేట, సెప్టెంబరు 29 (వుదయం ప్రతినిధి):**



డబ్బు సంపాదించడం గొప్ప కాదు, సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని ఆపదలో ఉన్నవారి కన్నీళ్లు తుడవడానికి ఉపయోగించడమే అసలైన గొప్పతనం. ఆ మాటకు నిదర్శనంగా నిలుస్తున్నారు అచ్చంపేటకు చెందిన యువ వ్యాపారవేత్త సారె రాజు.తాను చిన్నతనంలో చదువుకునే సమయంలో ఎదుర్కొన్న కష్టాలు, ఆర్థిక ఇబ్బందులను మరచిపోకుండా, అవే అనుభవాలతో పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. వుదయం దినపత్రికలో ప్రచురితమైన చదువుల తల్లి ఝాన్సీ కథనానికి స్పందించి, పేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతురాలైన ఝాన్సీ వైద్య విద్యకు అండగా నిలిచారు. తొలి ఏడాది చదువుకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వైద్య విద్య పూర్తయ్యే వరకు అన్నగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు అచ్చంపేటలోని అభ్యుదయ ప్రాథమికోన్నత పాఠశాలలో సొంత ఖర్చులతో దాదాపు రూ.12 లక్షలతో నూతన తరగతి గదులు నిర్మించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చులు భరించి ప్రాణదాతగా నిలిచారు. మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులను కలిసి వారి సాధకబాధకాలు తెలుసుకుని సహాయం అందించారు. గుండె శస్త్రచికిత్స చేయించుకున్న చారకొండ వెంకటేష్‌ను పరామర్శించారు. మరణించిన జర్నలిస్టు ఏబీఎన్ రవి కుటుంబానికి అండగా నిలిచి, ఆయన ఇద్దరు పిల్లల చదువు బాధ్యత తీసుకున్నారు. రవి కూతురు పదవ తరగతిలో 568 మార్కులతో పట్టణ సెకండ్ టాపర్‌గా నిలిస్తే, ఇంటర్ ఫీజును ప్రైవేట్ కాలేజీకి స్వయంగా చెల్లించారు."Pay Back to Society" అనే ఆలోచనతో ముందుకు సాగుతున్న సారె రాజు సమాజానికి నిజమైన ఆదర్శం.

## నాణ్యతలో రాజీ వద్దు..

# ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్ కర్నూల్ రూరల్ , సెప్టెంబరు 30, (వుదయం ప్రతినిధి):**



నాగర్‌కర్నూల్ పట్టణంలో మెడికల్ కాలేజీకి అనుబంధంగా 10 ఎకరాల్లో రూ.235 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 550 పడకల ఆసుపత్రి పనులను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు.

పనుల పురోగతిని అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, నిర్దేశిత ప్రమాణాల మేరకు పనులు జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి అందుబాటులోకి వస్తే జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, కృష్ణారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన పదహారేళ్ల కూతురు!

**నిరుపేద కుటుంబానికి దాతలు అండగా నిలవాలని నాయి బ్రాహ్మణ సంఘం విజ్ఞప్తి**

**నంగునూరు, సెప్టెంబర్ 29: వుదయం**





తండ్రి చేయూతతో చదువులో ముందుకు సాగాల్సిన పదహారేళ్ల బాలికకు విధి తీరని అన్యాయం చేసింది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి ఆకస్మికంగా మృత్యువాత పడటంతో ఆ ఇంట్లో విషాదం నెలకొంది. తండ్రి మృతదేహం ముందు కన్నీరుమున్నీరుగా విలపించిన ఆ చిన్నారి.. చివరకు తండ్రికి తలకొరివి పెట్టాల్సి రావడం అక్కడికి వచ్చిన వారందరినీ కంటతడి పెట్టించింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటకు చెందిన రాచకొండ మంగలి మహేశ్ బైక్ మెకానిక్‌గా కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవారు. సిద్దిపేటలోని కోటిలింగాల గుడి సమీపంలోని కాళ్ల కుంట రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య అనుజ, కుమార్తె కళ్యాణి ఉన్నారు. మహేశ్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా గుండె పోటుకు గురై మరణించారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి ఒక్కసారిగా దూరం కావడంతో భార్య, కుమార్తె దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. మహేశ్ ఏకైక సంతానమైన కళ్యాణి ప్రస్తుతం సిద్దిపేటలోని ఇందిరా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. చదువుకుని కుటుంబానికి అండగా నిలవాల్సిన ఆ చిన్నారి..నేడు తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగి పోయింది. తండ్రి మృతదేహం వద్ద ఆమె రోదించిన తీరు అక్కడున్న వారి హృదయాలను కలచివేసింది. సంప్రదాయం ప్రకారం తండ్రికి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారాలు నిర్వహించిన కళ్యాణిని చూసి అంత్యక్రియలకు హాజరైన వారు కన్నీటి పర్యంతమయ్యారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించిన మహేశ్ మరణంతో ఆ కుటుంబం ఆర్థికంగా మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పటికే నిరుపేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ఇప్పుడు జీవనాధారం కరువైంది. భర్తను కోల్పోయిన అనుజకు, తండ్రిని కోల్పోయిన కళ్యాణికి భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది. ముఖ్యంగా పదో తరగతి చదువుతున్న కళ్యాణి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగాలంటే దాతలు, మానవతా వాదులు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి చేయూత అందించాల్సిన అవసరం ఉంది. ఈ విషాదకర ఘటనపై సిద్దిపేట జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొత్వాల్ యాద నరేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన అనుజ, కళ్యాణిలను ఆదుకోవాలని దాతలకు విజ్ఞప్తి చేశారు. తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ముఖ్యంగా తండ్రిని కోల్పోయిన కళ్యాణి చదువు ఆగిపోకుండా మానవతా వాదులు సహకరించాలని పిలుపునిచ్చారు. 8008808943, 9949245610 నంబర్లకు ఫోన్‌పే లేదా గూగుల్ పే ద్వారా తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అందించే ప్రతి చిన్న సహాయం వారి జీవితాల్లో కొత్త ఆశను నింప గలదు. తండ్రిని కోల్పోయిన ఆ చిన్నారి చదువుకు భరోసా కల్పించి, కన్నీటిలో మునిగిన ఆ కుటుంబానికి మనమంతా మానవత్వంతో అండగా నిలుద్దాం.

## ఊర్కొండ అగ్రో రైతు సేవ కేంద్రంజిల్లా

# వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు తనిఖీ

**ఊర్కొండ న్యూస్ 29 వుదయం ప్రతినిధి**



నాగర్ కర్నూల్ జిల్లా ఉరకొండ మండలం కేంద్రంలోఈరోజు అనగా తేది 29.09.2026 నాడు ఉదయం 10 గంటలకు జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు సార్ గారు మండలం లోని అగ్రో రైతు సేవ కేంద్రంను ఇన్స్పెక్ట్ చేయడం జరిగింది. దుకాణంలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డు, లైసెన్స్ డిస్ప్లే, గోదాం వివరాలు తదితర వివరాలను చూసి నిబంధనలు తపక పాటించమని తెలియజేశారు. POS machine stock మరియు ఫిజికల్ స్టాక్ రెండు సరిగా ఉన్నాయా లేదా చెక్ చేయడం జరిగింది. ఎరువల విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురుకాకుండా చూస్కోవాలని స్పష్టం చేశారు నకిలీ ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు అని సూచించారు రైతులకు అందించే బిల్ బుక్ ను పరిశీలించి వివరాలు అన్ని సరిగా ఉండాలని సూచించారు.పాల్గొన వారు: మండల వ్యసాయాధికారి దీప్తి, Bommarasipalle AEO ఆంజనేయులు

# బాధిత కుటుంబానికి బహుజన మిత్రుల చేయూత

*** 50 కిలోల బియ్యం అందజేత**

**అక్బర్ పేట-భూంపల్లి , సెప్టెంబర్ 29, వుదయం:**



సిద్దిపేట జిల్లా అక్బర్ పేటభూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన బొట్ట ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది. విషయం తెలుసుకున్న బహుజన మిత్రుల బృందం మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి మానవతా దృక్పథంతో చేయూతనందించారు. కుటుంబానికి సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బహుజన మిత్రులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన మిత్రుల సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ప్లాట్లకు ఇంటి నంబర్లు.. విచారణకు డిమాండ్!

**37వ వార్డులో నాలుగు నంబర్ల కేటాయింపుపై కౌన్సిలర్ ఫిర్యాదు**

**అక్రమ సెల్లార్లు, ఫాగింగ్‌పై అధికారుల తీరుపై అసంతృప్తి**



సంగారెడ్డి వుదయం :

సంగారెడ్డి మున్సిపాలిటీలో నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పట్టణంలోని 37వ వార్డులో ఓపెన్ ప్లాట్లకు నాలుగు ఇంటి నంబర్లు కేటాయించిన వ్యవహారం మున్సిపల్ అధికారుల దృష్టికి వెళ్లింది. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ జలంధర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, వివరాలు సమర్పించారు. నిబంధనలకు విరుద్ధంగా కేటాయించిన ఇంటి నంబర్లపై వెంటనే విచారణ జరిపి, వాటిని తొలగించాలని కోరారు. స్పందించిన కమిషనర్ ఒకటి, రెండు రోజుల్లో విచారణ పూర్తి చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇదే సమయంలో మున్సిపాలిటీలో పారిశుద్ధ్య వ్యవస్థపైనా కౌన్సిలర్ జలంధర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలో దోమల సమస్య రోజురోజుకూ పెరుగుతున్నా ఫాగింగ్ సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. గతంలో ప్రతి రెండు రోజులకు ఒకసారి ఫాగింగ్ నిర్వహించేవారని, ప్రస్తుతం ప్రజలకు అవసరమైన స్థాయిలో సేవలు అందడం లేదన్నారు.

**అక్రమ సెల్లార్లపై చర్యలేవీ?**

సంగారెడ్డి పట్టణంలో అక్రమ సెల్లార్ల నిర్మాణాలు పెరుగుతున్నాయని కౌన్సిలర్ జలంధర్ ఆరోపించారు. సాధారణ ప్రజలు చిన్నపాటి నిర్మాణం లేదా షెడ్‌ను కొద్దిగా ముందుకు వేసుకున్నా వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, పెద్ద నిర్మాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లు నిర్మిస్తున్న వారిపై మాత్రం చర్యలు కనిపించడం లేదని ప్రశ్నించారు. టీపీఓ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో మున్సిపల్ సేవలు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ జలంధర్‌తో పాటు కౌన్సిలర్ జాఫర్ ఉన్నారు.

# కేసీఆర్ నగర్‌లో ఓటర్ల నోటీసుల ప్రక్రియ ముమ్మరం



**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 29)**

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్-1, ఫేజ్-2లో 'సర్' ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల జారీ, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు మొత్తం 4,131 నోటీసులు జారీ కాగా, 3,124 నోటీసుల ప్రక్రియ పూర్తయింది. మరో 1,807 నోటీసులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా స్పందించాల్సి ఉంది. నోటీసులకు స్పందించకుండా గడువు ముగిస్తే సంబంధిత ప్రక్రియపై ప్రభావం పడే అవకాశం ఉందని బీఎల్‌వోలు సూచిస్తున్నారు. మరో రెండు రోజుల గడువు మాత్రమే ఉండగా, 7వ తేదీని చివరి తేదీగా పేర్కొంటున్నారు. నోటీసులు అందుకున్న వారు గడువులోగా అవసరమైన ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు.

# బిలాల్‌పూర్‌లో పోషకాహార కార్యక్రమం పై అవగాహనా

**చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి**

**కోహీర్ , సెప్టెంబరు 29 (వుదయం ప్రతినిధి):**



కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోషకాహార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌తో పాటు రాము, డాక్టర్ దివ్యజ్యోతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.
చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, బరువు, ఎదుగుదల తదితర అంశాలను పరిశీలించారు.పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి తగిన సూచనలు అందించారు.
బరువు, ఎదుగుదలపై పరిశీలనచిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు.పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన పదార్థాలను తప్పనిసరిగా చేర్చాలని తెలిపారు.గుడ్లు, పాలు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు అందించాలని సూచించారు.తల్లిదండ్రులకు అవగాహనపిల్లల ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
పిల్లలకు అందుతున్న ఆహారం, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.పోషకాహార లోపం ఉన్న పిల్లలకు అవసరమైన వైద్య సలహాలు తీసుకోవాలని తెలిపారు.

**ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ**

పిల్లల బరువు, ఎదుగుదలను క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని పేర్కొన్నారు.తల్లిదండ్రులు అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం ఎంతో కీలకమని తెలిపారు.ఆరోగ్యకరమైన ఆహారంతో పిల్లలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీశైల పాతాళగంగలో పూజా పుష్పాలు, పత్రి నిమజ్జనం



**సంగారెడ్డి వుదయం**

శ్రావణమాసం సందర్భంగా సదాశివపేటలోని బసవేశ్వర మందిరంలో శివునికి, గణపతికి భక్తిశ్రద్ధలతో సమర్పించిన పూలు, పత్రిని శ్రీశైలంలోని పాతాళగంగలో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గందిగారాజు మాట్లాడుతూ, గత పెద్దలు పాటించిన సంప్రదాయాలను గత 43 సంవత్సరాలు గా కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బసవేశ్వర మందిరంలో పూజించిన పూలు, పత్రిని శ్రీశైలంలోని పాతాళగంగకు తీసుకెళ్లి నిమజ్జనం చేసినట్లు తెలిపారు. శ్రావణమాసంలో నిర్వహించే ఈ కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పూర్వీకుల ఆచార సంప్రదాయాలను భావితరాలకు కొనసాగించేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్రాది రచన్న, వీరమహేందర్, రమేష్, రవి,సురేష్, వైద్యు, వీరు, వినోద్, విశ్వనాథ్, నాగేష్, శేఖర్, నాగేష్, నర్సింలు, కిరణ్ వీరేందర్ వీరశైవ లింగాయత్ సమాజం ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో చేనేత సహకార సంఘం ఎన్నికలలో ఘర్షణ



**మరికల్ సెప్టెంబర్ ( 29 వుదయం ప్రతినిధి)**

ధన్వాడ మండల కేంద్రంలోని మంగళవారం చేనేత సహకార సంఘం ఎన్నికలు జరిగాయి కౌంటింగ్ జరిగే సమయంలో ఇరుగురు మధ్య ఘర్షణ జరగడంతో కౌంటింగ్ ఆపివేశారు మరియు ధన్వాడ పోలీసులు జోక్యం చేసుకుని ఇరువురికి నచ్చ చెప్పారు అందరు ప్రశాంతంగా ఉంటిని కౌంటింగ్ ప్రారంభిస్తామని తెలిపారు

# బిలాల్‌పూర్‌లో యువకుడి మృతి

**పోలీసులపై బంధువుల ఆరోపణలు**
*** జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా**
**బాధ్యులపై విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్**

**కోహీర్, సెప్టెంబరు 29 (వుదయం ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన శేఖర్ (28) అనే యువకుడు మంగళవారం ఉరివేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది.కొంతకాలంగా కొన్ని సమస్యలతో శేఖర్ మనస్తాపానికి గురైనట్లు స్థానికులు తెలిపారు.
అయితే పోలీసుల వేధింపులు, దెబ్బల కారణంగానే శేఖర్ బలవన్మరణానికి పాల్పడ్డాడని అతని బంధువులు ఆరోపించారు.శేఖర్ మృతిపై కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఘటనకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.
ఈ నేపథ్యంలో మృతదేహంతో జహీరాబాద్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు.
ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.
ఈ సందర్భంగా పోలీసులకు వ్యతిరేకంగా ఆందోళనకారులు నినాదాలు చేశారు.శేఖర్ మృతికి కారణమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఆందోళన నేపథ్యంలో జాతీయ రహదారిపై కొంత సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.పరిస్థితిని పరిశీలించి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికుల నుంచి వివరాలు సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.శేఖర్ మృతికి సంబంధించిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.మృతుడి బంధువులు చేసిన ఆరోపణలపై కూడా అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది.పోస్టుమార్టం నివేదికతో పాటు దర్యాప్తులో వెల్లడయ్యే అంశాలు కీలకంగా మారనున్నాయి.
ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.
దర్యాప్తు అనంతరం శేఖర్ మృతికి గల కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం



ఉంది.బంధువుల ఆరోపణలు నిజానిజాలు విచారణలో తేలాల్సి ఉంది.
ప్రస్తుతం ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.
యువకుడి మృతితో బిలాల్‌పూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం



**బాధిత కుటుంబానికి రూ. 4,12,500 ఆర్థిక సహాయం**

**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 29, వుదయం :**

సిద్దిపేట జిల్లా భూంపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన కుంట రేఖ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అండగా నిలిచారు. బాధిత కుటుంబం కష్టకాలంలో ఉందని తెలుసుకున్న ఆయన చొరవ తీసుకుని రూ. 4,12,500 ఆర్థిక సహాయం అందేలా చేశారు. సిద్దిపేట కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తో కలిసి ఆయన బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఆపదలో ఉన్న కుటుంబానికి అందించిన మానవీయమైన చేయూతని గ్రామస్తులు కొనియాడుతున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి సమాజం పట్ల తన బాధ్యతను చాటుకున్న బక్కి వెంకటయ్య సేవాభావాన్ని స్థానికులు అభినందిస్తున్నారు.

# ప్రత్యేక ప్రణాళికతో బోధన సాగాలి



*** రెమిడీయల్ బోధనతో విద్యార్థుల అభ్యసన స్థాయి పెంపు**
*** ఎప్పటికప్పుడు సమాచారాన్ని నవీకరించుకోవాలి: ఎంఈఓ గజ్జల కనకరాజు**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 29(వుదయం):**

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో విద్యాబోధన సాగించాలని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు సూచించారు. ఇందుప్రియాల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామాజిక శాస్త్ర కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు వారి స్థాయికి అనుగుణంగా బోధనా ప్రణాళికలను రూపొందించాలన్నారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి రెమిడీయల్ బోధన నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లోని అభ్యసన లోపాలను గుర్తించి, వాటిని అధిగమించేలా ప్రత్యేక బోధన అందించాలన్నారు. సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు సమకాలీన అంశాలు, నూతన సమాచారంపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకొని తమ సమాచారాన్ని నవీకరించుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలను సమకాలీన అంశాలతో అనుసంధానం చేస్తూ బోధిస్తే విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు షెకిల్ పాషా, రిసోర్స్ పర్సన్‌లు నవీన్‌కుమార్, జంపన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్‌పీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను వెంటనే అరెస్టు చేయాలి సీపీఎం మండల కార్యదర్శి అంతటి కాశన్న

**తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**తాడూరు, సెప్టెంబరు 29 (వుదయం ప్రతినిధి):**

తాడూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి అంతటి కాశన్న మాట్లాడుతూ, మండల పరిధిలోని శ్రీ లక్ష్మీ నారాయణ అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో రూ.19.59 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని దారి మళ్లించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై, పోలీసు అధికారుల సంయుక్త తనిఖీల్లో 8,755.883 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత ఉన్నట్లు తేలిందని, దీని విలువ సుమారు రూ.19.59 కోట్లు ఉంటుందని అధికారులు నిర్ధారించారని తెలిపారు. మిల్లు మేనేజింగ్ పార్టనర్ పొనుగంటి సుధాకర్ రావుతో పాటు మరో నలుగురు భాగస్వాములపై కేసు నమోదైందని, వారిని వెంటనే అరెస్టు చేసి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని కోరారు.రైతుల



కష్టాన్ని, ప్రభుత్వ సొత్తును స్వాహా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి ఏనుపోతుల కాశన్న, చెన్న బాలరాజ్, రాములు, చంద్రయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల గుర్తింపునకు ప్రత్యేక గ్రామసభ

**దీపాయంపల్లిలో వికసిత్ భారత్ గ్రామ పంచాయతీ ప్రణాళికపై చర్చ**
**గ్రామ ప్రజల భాగస్వామ్యంతో రిసోర్స్ మ్యాప్ రూపకల్పన**

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 29(వుదయం):**

గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు దీపాయంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వికసిత్ భారత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీబీజీపీపీ) రూపకల్పనపై చర్చించారు.గ్రామ సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం వల్ల గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన



ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మస్కూరి శ్రీశైలం, వార్డు సభ్యులు, మండల ఏపీవో రాజు, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

**నాగర్ కర్నూల్ రూరల్ సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి):**

నాగర్‌కర్నూల్ పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం సెప్టెంబరు 30న ఉదయం 11.30 గంటలకు సంఘ కార్యాలయంలో నిర్వహించనున్నారు. 2026 ఏప్రిల్-సెప్టెంబరు కార్యకలాపాలు, జమ-ఖర్చులు, 2025-26 ఆడిట్ నివేదిక ఆమోదంపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. సభ్యులందరూ



సమావేశానికి హాజరుకావాలని సీఈఓ పి. నరేష్, అధ్యక్షుడు గజ్జల నిరంజన్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

# రైతుల సేవల్లో కొత్త మార్పులకు సహకార సంఘం సన్నద్ధం

**బషీరాబాద్ (వుదయం, సెప్టెంబర్ 29):**



రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు సహకార సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం చైర్మెన్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సంఘం ప్రగతి, రైతుల సమస్యలు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు, మండల నాయకులు పాల్గొన్నారు. సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న రైస్ మిల్లు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, దీపావళి నాటికి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చైర్మన్ వెల్లడించారు. అదే సమయంలో పెట్రోల్ బంక్‌ను కూడా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సంఘానికి స్థిరమైన ఆదాయ వనరులను సమకూర్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సాంకేతిక సమస్యలపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానికంగా రైస్ మిల్లు అందుబాటులోకి వస్తే ధాన్యం కొనుగోలు అనంతరం లిఫ్టింగ్, రవాణా, షిఫ్టింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. దీంతో రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధికి డైరెక్టర్లు, సభ్యులు, రైతుల సహకారం ఎంతో అవసరమని చైర్మన్ పేర్కొన్నారు. అందరి సమన్వయంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి రైతుల అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సిబ్బంది సీఈవో వెంకటయ్య. ఫారుక్. తుకారం. రాజశేఖర్. బందప్ప. తదితరులు ఉన్నారు

# నేడు బషీరాబాద్‌లో మండల సర్వసభ్య సమావేశం

**బషీరాబాద్(వుదయం సెప్టెంబర్ 29):**

మండల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ శాఖల ప్రగతిపై సమీక్షించేందుకు బషీరాబాద్ మండల సర్వసభ్య సమావేశం నేడు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రైతు వేదికలో ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన తాజా వివరాలు, ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు. మండలంలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. అధికారులు సమగ్ర సమాచారంతో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సూచించారు.

# నిరుపేద కుటుంబానికి అండగా సర్పంచ్



**అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం**
**కులమతాలకు అతీతంగా సహకరించిన గ్రామ పెద్దలు**

దౌల్తాబాద్, సెప్టెంబర్ 29(వుదయం): నిరుపేద కుటుంబానికి గ్రామ సర్పంచ్ అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పంచం బాలవ్వ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తొండంగి సునీత నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా కులమతాలకు అతీతంగా క్రైస్తవ సంఘం తరఫున చర్చి పాస్టర్ రాగి ప్రభు కూడా రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. దీంతో కుటుంబానికి మొత్తం రూ.10 వేల సాయం అందించి అంత్యక్రియలకు అండగా నిలిచారు. ఆపద సమయంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్, పాస్టర్‌లను గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తొండంగి కరుణాకర్, మాజీ సర్పంచ్ బండి రాజు, జోడు స్వామి, తొండంగి పరశురాములు, చంద్రం, ఎల్లయ్యతో పాటు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది - చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక, సెప్టెంబర్ 29, వుదయం:**



కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక ఆర్టీసీ డిపోలో జరుగుతున్న రాష్ట్ర కార్మిక ఎన్నికల్లో భాగంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు సూచించారు. అంతకుముందు గౌరవ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన మచ్చ శ్రీనివాస్‌తో కలిసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ జెండా ఆవిష్కరణతో పాటు యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం దుబ్బాక డిపోను కార్మికులతో కలిసి సందర్శించారు. కార్మికులను చులకనగా చూడటం, ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని ఆర్టీసీ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కార్మికులతో సఖ్యతగా ఉంటూ ఆర్టీసీ డిపో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్, సెక్రటరీ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ సురేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్, శ్రీరామ్ నరేందర్, నక్క బాల వెంకన్న, ఐరేని సాయి తేజ గౌడ్, శివ కుమార్ పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు

**స్పెషల్ డ్రైవ్‌లో విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి.. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
**భోజనం నాణ్యత, మౌలిక వసతులు, బోధనపై ఆరా.. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచన**

**తాండూరు, సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి):**



తాండూరు మున్సిపల్ పరిధిలోని 1 నుంచి 6వ వార్డుల్లో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే.. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా బోధన, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తరగతుల నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే.. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యత, బోధన తీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.
అలాగే విద్యార్థుల హాజరు శాతం, విద్యా ప్రమాణాలు, తరగతుల నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన సౌకర్యాలు అందేలా చూడాలని సూచించారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని పరిష్కరించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా విద్యా సంస్థల పరిస్థితిని కూడా పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజా బాలరెడ్డి వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, పట్టణ అధ్యక్షులు నాగు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# "కలెక్టర్ ఆకస్మిక పర్యటన"

**న్యాల్కల్ సెప్టెంబర్:29 (వుదయం ప్రతినిధి )**

మంగళవారం రోజు,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.గారు, న్యాల్కల్ మండలంలో పర్యటించడం జరిగింది.రేజింతల్ సిద్దేశ్వర వినాయక టెంపుల్,దర్శించికొని, పొట్టిపల్లి గ్రామం లో ఆయిల్ ఫామ్ నర్సరీ ని సందర్శించి పరిశీలించండి జరిగింది.తధానంతరం హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ కి వెళ్లి,నీట్ పరీక్షలో ప్రతిభకనబర్చిన వారికి , మంచి ప్రోత్సాహంకం ఉంటుందని తెలిపారు.ఈ పర్యాటనలో కలెక్టర్ ప్ర



తిక్జైన్. గారు, ఆర్ డి ఓ దైవుజా.గారు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి

**అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
**గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం.. అభివృద్ధి పనులపై విస్తృత సమీక్ష**

**తాండూరు, సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి):**

గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచించారు. మంగళవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు .ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామాల సర్పంచులు , మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే బీఎంఆర్ విస్తృతంగా చర్చించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.
ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ సత్తర్, ఏఎంసీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కుంగ్‌ఫూలో రాణించిన మోడల్ స్కూల్ విద్యార్థినులు



విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్

**వట్‌పల్లి, సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి)**

కుంగ్‌ఫూ, కరాటే వంటి ఆత్మరక్షణ విద్య ల్లో విద్యార్థినులు రాణించడం అభినం దనీయమని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీనా అన్నారు. ఇటీవల సంగా రెడ్డి పట్టణంలో నిర్వహించిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రాష్ట్రస్థాయి బెల్ట్ ఎగ్జామ్‌లో పోతులబోగుడ తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిను లు పాల్గొని ప్రతిభ కనబరిచి బెల్టులను సాధించారు. గ్రాండ్ మాస్టర్ పోచయ్య చేతుల మీదుగా బెల్టులు అందుకున్న వారిలో బుష్రా, పార్వతి, బిందుశ్రీ, లక్ష్మి, మహేశ్వరి, శరణ్య, కీర్తి ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సి పల్ దీనా, పీడీ అరుణ, మాస్టర్ మురళి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, ఉపా ధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రవీంద్ర భారతి ముట్టడికి పిలుపు

**జన్నారం, సెప్టెంబర్ 29(వుదయం విలేఖరి)**



ఈ నెల 30న హైదరాబాద్ రవీంద్ర భారతి ముట్టడికి తెలంగాణ ఉద్యమ ధూం ధాం కళాకారులంతా తరలి రావాలని ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర నాయకులు కొండుకూరి రాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవ త్సరాలుగా శాంతియుతంగా ఎందరో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులను కలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన కళాకారులమంతా ఎలాంటి పని పాటలు లేకుండా పూట గడవని విధంగా రోజులు గడుపుతున్నామని తె లిపారు.ఈ నెల 30న చేస్తున్న రవీంద్ర భారతి ముట్టడితో అయితే ఉద్యోగా లు రావాలో, లేకుంటే కళాకారులు చావాలో తేల్చుకుందామని స్పష్టం చేశారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఉద్యోగాలు ఇవ్వకపోతే, ఈ ము ట్టడిలో ఎలాంటి ప్రాణ నష్టం జరిగినా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి రాజలింగం, అవునూరి సత్తయ్య, మర్క కోలా శ్రావణ్, లింగంపెల్లి శ్రావణి, లింగంపెల్లి మనోజ్ కుమార్, గూడ రాజేందర్, కొల్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టే ఉన్న భూములను పరిరక్షించాలి

**జన్నారం, సెప్టెంబర్ 29 (వుదయం విలేఖరి)**




జన్నారం మండలం మొర్రిగూడ గ్రామ సర్వే నంబర్ 64, 65 లోని తమ పూ ర్వీకుల భూమిని కబ్జాదారుల నుంచి పరిరక్షించాలని గాజుల కోట మల్ల య్య, గాజుల లింగయ్య కుటుంబీకులు మంచిర్యాల కలెక్టర్,ఆర్డీఓ, తహసీల్దార్ కు వినతి పత్రాలు అందజేశారు. సదరు భూమికి సంబంధించి హైకోర్టులో డబ్ల్యూ.పి.ఎం.పి నం.23214 ఆఫ్ 2008, డబ్ల్యూ.పి నం.17839 ఆఫ్ 2008 లో 2008 సెప్టెంబర్ 8న జస్టిస్ ఎన్.వి.రమణ స్టేటస్ కో ఉత్తర్వులు ఇచ్చారని వారు పేర్కొన్నారు.అయితే కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగానే ఎంఆర్ఓ ఇనాం పట్టా భూమిని రిజిస్ట్రే షన్ చేయడం జరిగిందని వారి తరపు న్యాయవాది కొరివి శివ శంకర్ ఆరో పించారు. హైకోర్టు స్టే ఉండగా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నిస్తూ ఎంఆర్ఓ, కలెక్టర్, ఆర్డీఓ లకు దరఖాస్తు ఇచ్చామ ని, వెంటనే ఆ రిజిస్ట్రేషన్ ను బ్లాక్ లో పెట్టాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఎంఆర్ఓ కలెక్టర్ కు నివేదిక పంపి స్తామని చెప్పగా, తప్పు చేసింది మీరే కనుక మీరే బ్లాక్ లో పెట్టాలని కోరినట్లు తెలిపారు.కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ప్రత్యర్థులు భూమిని ఆక్రమించేందు కు ప్రయత్నిస్తున్నారని, అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు

# విద్యార్థులపై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?

**--నీరటి రాంప్రసాద్**

**జన్నారం, సెప్టెంబర్ 29 (వుదయం విలేఖరి)**



మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహి స్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా వెంటనే టిఫిన్స్ మరియు మధ్యాహ్న భోజనం జిల్లాలోని మిగతా మండలాల విద్యా ర్థులకు ఎలాగైతే సప్లై చేస్తున్నారో అదే విధంగా జన్నారం మండల విద్యార్థు లకు కూడా అందించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ డిమాండ్ చేశారు.సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ప్రజా వాణి లో వినతి పత్రం అందజేశారు.. అనంతరం రామ్ ప్రసాద్ మాట్లా డుతూ జిల్లా అధికారులు ఎందుకు జన్నారం మండల విద్యార్థులపై వివక్ష చూపిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యార్థులకు భోజనాన్ని అందిం చాలని కోరితే నిర్లక్ష్యంగా అక్కడికి సప్లై దూరం అవుతుంది, ట్రాన్స్ పోర్ట్ ఎవరు భరిస్తారు, అదంతా హరికృష్ణ ఫౌండేషన్ వల్ల నిర్ణయం, జన్నారం మండలానికి మంచిర్యాల కిచెన్ నుండి పంపించడం కుదరదు అంటూ సమాధానం చెప్పడం నిజంగా సిగ్గుచేటని మండిపడ్డారు.మంచిర్యాల నుండి చెన్నూరు మండలానికి పంపి, పక్కన ఉన్న పెద్దపల్లి, జగిత్యాల జిల్లా లకు పంపిస్తూ స్వయంగా మీరే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, మీ పరిధిలోని జన్నారం మండలంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు పంపించడానికి ట్రాన్స్ పోర్ట్ దూరం అనే మాట మాట్లా తగదని గుర్తు చేశారు.వెంటనే జిల్లా లోని అన్ని మండలాలకు అదే విధంగా పక్క జిల్లాలకు ఎలాగైతే టిఫిన్స్ మరియు మధ్యాహ్న భోజనం పంపిణీ చేస్తున్నారో జన్నారం మండలంలో ఉన్న విద్యార్థులకు కూడా అదే విధంగా పంపిణీ త్వరలోనే ప్రారంభించాలని, లేని పక్షంలో మండలంలోని విద్యార్థు లతో కలిసి దశలవారీ ఉద్యమాలకు అన్ని సంఘాలను కలుపుకొని పిలుపు నిస్తామని హెచ్చరించారు.

# బొల్లం సైదులు మృతి బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాళి**

**మునగాల సెప్టెంబర్ 29 (వుదయం ):-**



మునగాల మండలంజగన్నాథపురం గ్రామానికి చెందిన బొల్లం సైదులు అనా రోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గ్రామానికి చేరుకుని సైదులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సైదులు కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి సంబం ధించిన వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రా మస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టు ల కేసులో విచారణకు హాజరు



**వట్‌పల్లి, సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి)**

ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధి పై ఆగస్టు 26న బీఆర్ఎస్ సోషల్ మీడియా ఖాతాలో పెట్టిన పోస్టు విషయంలో నమోదైన కేసులో బీ ఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి అశోక్ కుమార్ మంగళవారం వట్‌ప ల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజర య్యారు. పోస్టులో మంత్రి దామోదర్ రాజనర్సింహ కుమార్తె త్రిష ఫొటోను ఉపయోగించడంపై మహిళల మనో భావాలు దెబ్బతిన్నాయని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దైనట్లు అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసులో హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల మేరకు పోలీసుల విచా రణకు హాజరవుతున్నామని చెప్పారు. గతంలో సెప్టెంబర్ 23, 26 తేదీల్లో నూ విచారణకు హాజరయ్యామని తెలిపారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అశోక్ కుమార్ స్పష్టం చేశారు.

# భూ రీ సర్వే, గురుకులాలపై కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

**రికార్డుల ఆధారంగా భూముల వివరాలను పక్కాగా నిర్ధారించాలి**

**విద్యార్థుల భద్రత, ఆహార నాణ్యతలో రాజీ వద్దు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి)**



అన్నపురెడ్డి మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్య టించారు. నరసాపురం గ్రామ పరిధిలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను పరిశీలించడంతో పాటు, అన్నపురెడ్డి పల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల, తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశా లలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ రీ సర్వే పురోగతి, విద్యార్థులకు అందు తున్న వసతులు, ఆహార నాణ్యత, పా రిశుధ్యం, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భూ రీ సర్వేలో పారదర్శకత పాటించాలి

నరసాపురం గ్రామ పరిధిలో కొనసాగు తున్న భూ రీ సర్వే పనులను పరిశీలిం చిన కలెక్టర్ అంకిత్.. సర్వే సిబ్బంది, తహసీల్దార్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ విస్తీర్ణం, సరి హద్దులు, పట్టా భూములు, వివిధ సర్వే నంబర్లకు సంబంధించిన వివరాలను రికార్డులతో సరిపోల్చి పరిశీలించారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన వి స్తీర్ణం, హక్కుదారు, సంబంధిత శాఖ వి వరాలను రెవెన్యూ, సర్వే, అటవీ, ఇతర శాఖల రికార్డులతో సమగ్రంగా పరిశీ లించి ఖచ్చితంగా నిర్ధారించాలని అధి కారులను ఆదేశించారు.నరసాపురం గ్రామంలో సుమారు 1,058 ఎకరాల భూమి, 13.5 కిలోమీటర్ల మేర గ్రామ సరిహద్దు ఉన్నందున సరిహద్దుల నిర్ధా రణతో పాటు భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెల 3న నిర్వహించిన గ్రామసభలో వచ్చిన అంశాలను కూడా పరిశీలించాలని తెలిపారు. అన్నదైవం ప్రాజెక్టుకు సంబంధించిన భూములు, సర్వే నంబర్ 47లోని దేవాదాయ భూముల వివరాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాలని ఆదేశం చారు.సర్వే నంబర్ 39లోని సుమారు 264 ఎకరాల భూమికి సంబంధించి ఖచ్చితమైన హక్కుదారు, సంబంధిత శాఖ వివరాలను రికార్డుల ఆధారంగా నిర్ధారించాలని సూచించారు. ఈ భూమికి సంబంధించి అటవీ శాఖ ఆక్రమణ ఉందంటూ వచ్చిన అభ్యంత రాల నేపథ్యంలో రెవెన్యూ, అటవీ శాఖ రికార్డులను పరస్పరం పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని ఆదేశం చారు. సర్వే నంబర్ 40లోని సుమారు 200 ఎకరాల భూమికి సంబంధించిన దానం, దత్తత, హక్కులు, బదలాయింపు రికార్డులను కూడా పూర్తిస్థాయిలో పరి శీలించాలని సూచించారు. రైతులు, ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను నిబంధనల ప్రకారం పరి శీలించి రీ సర్వే ప్రక్రియను పారదర్శకం గా పూర్తి చేయాలని తెలిపారు.ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టిఅనంతరం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. వంటశాల, నిల్వ గది, విద్యార్థులకు అందించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీ లించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, రాగిజావ, చికెన్ తదితర ఆహార పదార్థాలు అందుతున్నా యా, వాటి నాణ్యత ఎలా ఉంది, వంట శాలలో పరిశుభ్రత పాటిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. బియ్యం, పప్పులు తదితర నిత్యావసర సరుకుల నిల్వలను తనిఖీ చేశారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అం దుతున్న ఆహారం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రి, వసతి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థుల సమస్యలను ఎప్ప టికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. ఫుడ్ పాయిజనింగ్‌కు తావులేకుండా జాగ్రత్తలుతెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశా లను కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, వారికి అం దుతున్న ఏకరూప దుస్తులు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ని ప్రహరీ, విద్యార్థుల భద్రతకు సంబం ధించిన అంశాలను పరిశీలించి అవసర మైన చర్యలు చేపట్టాలని సూచించారు. బాలికల గురుకుల వంటశాలను పరి శీలించిన కలెక్టర్.. విద్యార్థులకు అం దించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారం, మెనూ అమలు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. బియ్యం, పప్పులు తదితర సరుకులను కప్పి సుర క్షితంగా నిల్వ చేయాలని ఆదేశించారు. వంటశాలలో బల్లులు, ఎలుకలు, ఇతర కీటకాలు ప్రవేశించకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, ఆహార కలు షితానికి, ఆహార విషబాధకు ఎట్టి పరి స్థితుల్లోనూ తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతవిద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురుకుల విద్యాసంస్థల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చిమొక్కలు, చెత్తాచెదా రాన్ని తొలగించాలని సూచించారు. పాములు, విషపూరిత జంతువులు ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.విద్యార్థుల మధ్య ఏవైనా సమస్యలు లేదా వివాదాలు తలె త్తితే సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లాలని సూచించారు. ప్రభుత్వం విద్యా ర్థుల కోసం కల్పిస్తున్న ప్రతి సౌకర్యం, పథకం పూర్తిస్థాయిలో వారికి అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ స్వర్ణ, ఆయా గురుకులాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్వే సిబ్బంది, సంబంధిత శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# వెట్‌ల్యాండ్స్, అటవీ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

**క్షేత్రస్థాయిలో హద్దుల నిర్ధారణతో పాటు రికార్డుల సమగ్ర పరిశీలనకు కలెక్టర్ అంకిత్ ఆదేశం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి)**



వెట్‌ల్యాండ్స్ సరిహద్దుల నిర్ధారణ, అటవీ భూముల పరిరక్షణ, ఆక్రమణల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాల ని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో వెట్‌ల్యాండ్స్ సరిహద్దుల నిర్ధారణ, అటవీ భూముల పరిరక్షణ, ఆక్రమణల నియంత్రణ, అటవీ భూముల మళ్లింపు, అటవీ హక్కుల చట్టం, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ వెట్‌ల్యాండ్స్ సరిహద్దుల నిర్ధారణలో కేవలం ఆన్‌లైన్ రికార్డులు, కేఎంఎల్ పటాలపైనే ఆధార పడకుండా క్షేత్రస్థాయిలో భౌతిక పరిశీ లన నిర్వహించి హద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. రెవెన్యూ, నీటిపారుదల, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో సర్వే నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితుల ను రెవెన్యూ రికార్డులు, కేడస్ట్రల్ పటాలు, పాత రికార్డులతో సరిపోల్చి పరిశీలిం చాలని ఆదేశించారు.డీజీపీఎస్ సాంకే తికత అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానిని వినియోగించి వేగంగా సరిహ ద్దుల నిర్ధారణ పూర్తి చేయాలని, అవసర మైన చోట మొబైల్ జీపీఎస్ ద్వారా క్షేత్ర స్థాయి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. చేపట్టిన ప్రతి సరిహద్దు నిర్ధా రణకు సంబంధించిన ఛాయాచిత్రాలు, జీపీఎస్ వివరాలు, ఇతర ఆధారాలను భద్రపరచాలని సూచించారు. కేఎంఎల్ సమాచారం, కేడస్ట్రల్ పటాలు, రెవెన్యూ రికార్డుల మధ్య వ్యత్యాసాలు ఉంటే క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

వెట్‌ల్యాండ్స్ పరిధిలోని ప్రభుత్వ, నీటి పారుదల శాఖ, ప్రైవేట్ భూములు, ఆక్ర మణలకు సంబంధించిన వివరాలను స్పష్టంగా గుర్తించి ప్రత్యేకంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. భవి ష్యత్‌లో ఎలాంటి భూ వివాదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సమగ్రంగా నమోదు చేసి పక్కాగా భద్రపరచాలని తెలిపారు.అటవీ ఆక్ర మణలపై కఠిన చర్యలుఅటవీ భూముల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల ని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదే శించారు. అటవీ భూముల్లో ఆక్రమణ లను గుర్తించి రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా క్షే త్రస్థాయి పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ, అటవీ, అసైన్డ్ భూములపై ఉన్న ఆక్రమణలను రికా ర్డుల ఆధారంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. అటవీ భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి, భవిష్యత్‌లో ఆక్రమణలకు అవకాశం లేకుండా నిరంతర పర్యవే క్షణ చేపట్టాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల ని, ఆక్రమణల తొలగింపు వంటి సున్ని తమైన చర్యల సమయంలో అవసరమైన పోలీస్ సహకారాన్ని ముందుగానే సమ న్వయం చేసుకోవాలని సూచించారు. అటవీ భూముల మళ్లింపుపై సమ న్వయంఅటవీ భూముల మళ్లింపు, కేటాయింపు, అటవీ అనుమతులు, రహదారులు, విద్యుత్ లైన్లు తదితర అంశాల్లో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ తెలిపారు. వివిధ అభివృద్ధి పనులకు సం బంధించిన అటవీ భూముల మళ్లింపు లో నిబంధనలు, అనుమతులు, పరిహార భూముల వివరాలు, క్షేత్రస్థాయి పరిస్థి తులను పూర్తిగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.అటవీ హక్కుల చట్టం కింద వచ్చిన దరఖా స్తులు, కోర్టు కేసులు, రెవెన్యూ-అటవీ భూముల హద్దుల వివాదాలను నిబంధ నల ప్రకారం త్వరితగతిన పరిష్కరించా లని ఆదేశించారు. పెండింగ్ కేసులను మండలాల వారీగా సమీక్షించి పరిష్కా రానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. వన్యప్రాణుల భద్రతకు ప్రాధాన్యతఅట వీ సంరక్షణతో పాటు పర్యావరణ పరి రక్షణ, వన్యప్రాణుల భద్రతకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. అటవీ ప్రాంతాలు, అభయా రణ్యాల పరిధిలో విద్యుత్ లైన్ల వల్ల వన్య ప్రాణులకు ప్రమాదం జరగకుండా అవ సరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని సూచించారు.కిన్నెరసాని ఎకో టూరిజం అభివృద్ధికి వేగంకిన్నెరసాని ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధికి రూపొం దించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కిన్నెరసాని అభయారణ్య ప్రాంతంలో పర్యాటక మౌలిక వసతులు, సఫారీ, కాటేజీలు, గిరిజన పర్యాటక సర్క్యూట్, మ్యూజియం తదితర ప్రతిపాదనలను సంబంధిత శాఖల సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశా లు కల్పించే విధంగా ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని తెలిపారు.ప్రతి శాఖ తమ పరిధిలో చేపడుతున్న పనుల నెలవారీ పురోగతి వివరాలను సిద్ధం చేసి సమీక్షకు సమర్పించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. అటవీ, రెవెన్యూ, పోలీస్, నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, ఐటీడీఏ తదితర శాఖలు సమ న్వయంతో పనిచేస్తే భూ పరిరక్షణ, అటవీ సంరక్షణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు.ఈ సమీక్షలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐటీడీఏ పీఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి. వెంకటగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం. విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, భద్రాచలం అటవీ డివిజన్ అధికారి నిషా, కొత్తగూడెం ఆర్డీఓ మధు, తహసీ ల్దార్లు, అటవీ, రెవెన్యూ, నీటిపారుదల, పోలీస్, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, ఐటీడీఏ తదితర శాఖల అధికారులు పాల్గొ న్నారు.

# ఊపిరి తీసుకోవడమే కష్టమైనా.. తల్లీబిడ్డను కాపాడిన వైద్యులు



**పోలియో, వెన్నెముక వంకర, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి విజయవంతంగా ప్రసవం**

**కోదాడ సెప్టెంబర్ 29(వుదయం)**

తీవ్ర ఊపిరితిత్తుల సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయ వంతంగా ప్రసవం నిర్వహించారు. మంగళవారం కోదాడ పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డాక్టర్ జోష్ణ వివరాలు వెల్లడించారు. చిన్ననాటి నుంచి పోలియోతో పాటు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్ 2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న మహిళ 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస సమ స్యతో ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. ఆమెను ఐసీయూలో ఉంచి బైపాప్ శ్వాస సహాయం అందిస్తూ వైద్యులు నిరంతరం పర్యవేక్షించారు.పల్మనా లజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అన స్థీషియా, నియోనాటాలజీ నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి, రీజినల్ అనస్థీషియాతో సిజేరియన్ నిర్వహించారు. దీంతో 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు.ప్రసవం అనంతరం తల్లికి కూడా ఐసీయూలో బైపాప్ కొనసాగిం చి, ఆరోగ్యం మెరుగుపడిన అనంతరం డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవం తంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యా జమాన్యం పేర్కొంది.ఈ సమావేశంలో డాక్టర్లు రామకృష్ణ, యుగంధర్ బట్టు, మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్ రెడ్డి, వెం కటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దె నిధుల 'స్వాహా'.. పురపాలకంలో ప్రకంపనలు!

**గద్వాల మున్సిపాలిటీలో రూ.11.28 లక్షల అద్దె సొమ్ము పక్కదారి**

**నిబంధనలు పాతరేసి.. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేతికి వసూళ్లు**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా వేటు.. ఉద్యోగుల సస్పెన్షన్**

**రంగంలోకి అదనపు కలెక్టర్.. విచారణ వేగవంతం**

**గద్వాల, సెప్టెంబర్ 29 (వుదయం బ్యూరో)**




గద్వాల పురపాలక సంఘంలో అక్రమా ర్కుల లీలలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మున్సిపాలిటీకి చెందిన షాపుల అద్దె వసూళ్లలో పెద్ద ఎత్తున సొమ్ము పక్కదారి పట్టిన వ్యవ హారం స్థానికంగా తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఏకంగా రూ.11.28 లక్షల అద్దె సొమ్ము మున్సిపల్ ఖాతాకు చేరకుండా మాయం కావడం అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ నిబంధనలను బొందపెట్టి, అద్దె వసూళ్ల బాధ్యతలను ఏకంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి అప్పగించడం వెనుక ఉన్న పెద్దల బాగోతంపై అధికారులు దృష్టి సారించారు. ఈ తీవ్రమైన ఉల్లంఘన పై స్పందించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, బాధ్యులైన ఉద్యోగులపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. ఖజానాకు గండి.. ఎవరి జేబుల్లోకి? మున్సిపల్ ఆదాయా నికి గండి కొడుతూ, వసూలైన నగదును సకాలంలో ప్రభుత్వ ఖాతాలో జమ చేయకుండా కాలయాపన చేయడం వెనుక పెద్ద ముఠా హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన లక్షలాది రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్లా యనే కోణంలో అధికారులు లోతుగా శోధిస్తున్నారు. అసలు నిబంధనలకు విరుద్ధంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రశీదు పుస్తకాలు అందించి అద్దెలు వసూలు చేయించే ధైర్యం ఎవరిచ్చా రు? అన్నదిప్పుడు యంత్రాం గంలో హాట్ టాపిక్‌గా మారింది.రికార్డులపై విచారణాధికారి జల్లెడఈ సమగ్ర అక్ర మాల బాగోతాన్ని తేల్చేందుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావును విచారణా ధికారిగా ని యమించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రశీదు పుస్తకాలు, నగదు లెక్కలు, జమ చేసిన రికార్డులను అధికారులు పూర్తిస్థా యిలో జల్లెడ పడుతున్నారు.విచారణలో తేలాల్సిన కీలక కోణాలు:వ్యాపారుల నుంచి వసూలు చేసిన మొత్తం ఎంత? అందులో ప్రభుత్వ ఖాతాకు జమ చేసిన సొమ్ము ఎంత? క్కదారి పట్టిన రూ.11.28 లక్షల అసలు లెక్కలేమిటి? ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి బాధ్యతలు అప్ప గించిన సూత్రధారులు ఎవరు?

శాఖాపరమైన విచారణ పూర్తయిన తర్వాత మరికొందరిపై కూడా వేటు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపాలి టీలో ఏళ్ల తరబడి సాగుతు న్న ఈ అక్రమ వసూళ్ల వ్యవహారంలో మరిన్ని విస్తుపోయే నిజాలు బయటపడే అవకాశముందని పురపాలక వర్గాలు పేర్కొంటున్నాయి

# రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 29 (వుదయం):**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానమం త్రి నరేంద్ర మోదీ, హిందూ సమాజాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగ ళవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరి ధిలోని అన్నారం వార్డులో ఆందోళన చే పట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హిందూ సమాజాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంగా రెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కరు రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాలేపల్లి రాజేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కోణం విఠల్, గుమ్మడిదల మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ప్రైవేట్ సర్వేయర్ మృతి.
## మృతదేహంపై పూలమాల వేసిన మాజీ ఎంపీపీ

**ఖానాపురం, సెప్టెంబర్ 28**
**(వుదయం ప్రతినిధి):**



మండల కేంద్రానికి చెందిన ప్రైవేటు సర్వేయర్ కొరిటాల వెంకటేశ్వర్లు (53) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యుల పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్. ఉప సర్పంచ్ ఉప్పు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ తక్కలపల్లి రమేష్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, వార్డు సభ్యుడు అజహర్, నాయకులు నూనెల కుమారస్వామి, కామిశెట్టి సుధీర్, బోడ దేవా, డెంకల వెంకటేశ్వర్లు,గంగాపురం రాజు, వంగ గణేష్, కుందనపెల్లి సుధాకర్,చాగంటి వెంకటేశ్వర్లు, పాటి యాదగిరి, మొహినోద్దీన్, చెన్నూరి సత్యం, పెంతల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సర్వేయర్ మృతి



**మృతదేహంపై పూలమాలవేసిన ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి**
**.ఖానాపురం, సెప్టెంబర్ 28**
**(వుదయం ప్రతినిధి):**
మండల కేంద్రానికి చెందిన ప్రైవేటు సర్వేయార్ కొరటాల వెంకటేశ్వర్లు(53) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, డివిజన్ ఆత్మ అధ్యక్షుడు యడ్ల బిక్షం రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, సొసైటీ పర్సన్ దేవినేని వేణుగోపాల్ రావు, వార్డు సభ్యులు శాఖమూరి ముఖేష్ చౌదరి, చలికంటి మల్లికార్జున్, సీనియర్ నాయకులు మండవ ప్రసాదరావు, శాఖమూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సబ్‌ప్లాన్‌పై వేం నరేందర్‌రెడ్డికి వినతి

**రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు గబ్బెట బాబు**
**రాయపర్తి సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి):**



ఎస్సీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు గబ్బెట బాబు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గాల అభివృద్ధి, నిధుల వినియోగం, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు గబ్బెట బాబు పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిధుల కేటాయింపు, అమలు తీరుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, పలు అంశాలపై వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఎస్సీ వర్గాల సమస్యలను ప్రభుత్వ స్థాయిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని గబ్బెట బాబు కోరారు.

## వయోవృద్ధుల గౌరవమే మన బాధ్యత



**ఘనంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాండ్ పేరెంట్స్ డే..**
**రాయపర్తి సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి):**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్న వయోవృద్ధులను ఆహ్వానించి వారితో పిల్లలుమమేకమయ్యేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.తరాల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడంతో పాటు వయోవృద్ధులకు గౌరవప్రదమైన జీవితం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అవగాహన కల్పించిన్నారు.పిల్లలు, వయోవృద్ధులతో చిన్నచిన్న ఆటలు, వివిధ ఆక్టివిటీస్ నిర్వహించి ఆనందకర వాతావరణం కల్పించారు.తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టంపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వయోవృద్ధులకు ఎలాంటి సహాయం లేదా సమస్య ఎదురైనా టోల్‌ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. వయోవృద్ధుల గౌరవం, సంరక్షణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ చంద్రకళ, అయిత విజయరాణి, ఆయా ఐత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి బడి ప్రారంభం.. విద్యకు కొత్త వెలుగు

**హ్యాండ్ ఆఫ్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యకు చేయూత...**
**రాయపర్తి సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి):**



గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు దూరంగా ఉన్నవారికి అక్షరజ్ఞానం అందించాలనే లక్ష్యంతో హ్యాండ్ ఆఫ్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలో రాత్రి బడిని ప్రారంభించారు. ట్రస్ట్ ఫౌండర్ జయపాల్ రెడ్డి, క్రిస్టఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాత్రి బడిని గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్నసంతోష్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాత్రి బడి ద్వారా విద్యకు దూరమైన వారు చదువుకునే అవకాశం లభిస్తుందని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యాభివృద్ధికి సహకరిస్తున్న హ్యాండ్ ఆఫ్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్, వార్డు సభ్యులు కందికట్ల రేణుకయాకయ్య, తాటికాయల నాగరాణిభాస్కర్, మహంకాళి రమ, భీమని రమేష్, చిర్ర నాగరాజు, కందికట్ల రామకృష్ణ, భీమని అపర్ణ, నేలవెల్లి సుబ్బారావు, దొమ్మటి లలిత, ఎండి చోటే సాహెబ్, పాస్టర్ జోసెఫ్, పాస్టర్ అరుణ్ పాల్, మహిళా సంఘాల నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, రాత్రి బాడీ టీచర్ సిన్న పెల్లి అనిత రాజు, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం
## ఎంపీడీవో వనపర్తి అద్వైత

**ఖానాపురం, సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి):**



నేడు బుధవారం ఉదయం 10:30 మండల సర్వసభ్య సమావేశంను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వనపర్తి అద్వైత తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేడు ఉదయం 10:30 నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలుపుతూ, సర్వసభ్య సమావేశానికి వచ్చే అధికారులు గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పూర్తి నివేదికలతో సర్వసభ్య సమావేశానికి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

## మత్తుకు దూరంగా.. ఉజ్వల భవిష్యత్తుకు చేరువగా

**సరదా కోసం వ్యసనాలకు బానిస కావొద్దు**
**విద్య, క్రీడలు, సృజనాత్మకత వైపు యువత దృష్టి సారించాలి**
**ఆర్ట్స్ కళాశాల అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్‌పేయి**
**హనుమకొండ, సెప్టెంబర్ 29**
**(వుదయం జిల్లా ప్రతినిధి) :**



యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా.. తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడంపై దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్‌పేయి పిలుపునిచ్చారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై' విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలన్నారు. స్నేహితుల ప్రభావం, సరదా కోసం ఒకటి రెండు సార్లు మత్తు పదార్థాలు తీసుకుంటే.. అదే క్రమంగా వ్యసనంగా మారి జీవితం నాశనమవుతుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను విద్య, క్రీడలు, సమాజ సేవ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ ఆచార్య ఈసం నారాయణ, నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ కుమార్‌స్వామిలు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్యపరమైన అనర్థాలు, చట్టపరమైన చిక్కులను వివరించారు. తోటి మిత్రులు ఎవరైనా మత్తుకు బానిసలవుతున్నట్లు గుర్తిస్తే.. వారిని సరైన మార్గంలోకి తెచ్చే బాధ్యత విద్యార్థులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రమేష్, డాక్టర్ చందర్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## మామునూరు విమానాశ్రయానికి అంబేద్కర్ పేరు పెట్టాల్సిందే

**లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాలతో ఆందోళన.. మాస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు మాదిగ**
**వర్ధన్నపేట, సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి):**



మామునూరు విమానాశ్రయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని మాస్ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మామునూరు విమానాశ్రయానికి అంబేద్కర్ పేరు పెట్టాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. మామునూరు విమానాశ్రయానికి అంబేద్కర్ పేరు పెట్టే విషయంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ పేరు పెట్టాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాలను ఏకం చేసి దశలవారీగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జన్ను రాములు మాదిగ పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం కోసం ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జన్ను నర్సయ్య , అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ జంగిలి భాస్కర్ తో పాటు పట్టణ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా పై నిబంధనలు పాటించాలి

**చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్**
**చిట్యాల: సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి):**



ఇసుక రవాణా పై ట్రాక్టర్ల యాజమానులు డ్రైవర్లు నిబంధనలు పాటించాలి అని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఆదేశించారు మంగళవారం చిట్యాల మండల పరిధిలోని మానేరు వాగు ప్రాంతాన్ని చిట్యాల సబ్ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ పరిశీలించారు. అనంతరం అక్కడ ఇసుక లోడింగ్ చేసే కూలీలు, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో సమావేశమై ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక తరలింపులో ట్రాక్టర్ల నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ఇసుక లోడింగ్ చేసే లేబర్‌కు ప్రతి ట్రాక్టర్‌కు నిర్ణీత రుసుముగా రూ. 800 మాత్రమే చెల్లించాలని తీసుకోవాలని తెలిపారు. ఇసుక తరలించే అన్ని ట్రాక్టర్లకు తప్పనిసరిగా రవాణా శాఖ ఆమోదించిన నెంబర్ ప్లేట్లు మాత్రమే ఉండాలి అని ట్రాక్టర్ నడిపే డ్రైవర్ల వద్ద తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, అలాగే ట్రాక్టర్‌కు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ పత్రాలు ఉండాలి అని ఇసుక రవాణా సమయంలో రోడ్డుపై ఇసుక పడకుండా, వెనుక వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ట్రాక్టర్‌పై కచ్చితంగా గ్రీన్ మ్యాట్ (పచ్చ పరదా) కప్పాలి అని ఆదేశించారు నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**ప్రతీ ఒక్క ఉద్యోగి ఆన్లైన్లో ముఖ చిత్రం హాజరులో నమోదు చెయ్యాలి,**
**- కలెక్టర్ స్నేహ శబరిష్.**
**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 29**
**వూదయం జిల్లా ప్రతినిధి**



జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి
(225) అర్జీలు, ప్రజావాణి కార్యక్రమం లోవచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రతీ ఒక్కరూ ఆన్లైన్ ముఖ చిత్రం హాజరులో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో, మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ రెవిన్యూ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల (ఇంచార్జ్) పురుషోత్తం లతో కలిసి,వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం పై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పిన వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు . గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు కోసం పట్టభద్రులైన ఓటర్లు ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 93 ) అర్జీలను ప్రజలు అందజేయగా మహబూబాబాద్ , ఆర్డీవో కార్యాలయాల్లో ( 03 ), ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు ( 123 ) వచ్చాయి.ఈ ప్రజావాణిలో కార్యక్రమంలో డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, సిపిఓ శ్రీనివాసరావు, డిహెచ్ఎస్ఓ జీ. మరియన్న, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ పాల్గొన్నారు

## నల్లబెల్లి కేజీబీవీలో 'స్ఫూర్తి' కార్యక్రమం

**ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్**
**నల్లబెల్లి, సెప్టెంబర్ 29( వుదయం):**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కేజీబీవీ) బాలికల విద్యాలయాన్ని మండల తహసీల్దార్ ముప్పుకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 10, 11, 12 తరగతుల విద్యార్థినులకు 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని నిర్వహించారు. పదో తరగతి అనంతరం ఎంచుకోవాల్సిన కోర్సులు, కెరీర్ గైడెన్స్, భవిష్యత్ లక్ష్యాల సాధనపై విద్యార్థినులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాల ఆవరణతో పాటు పలు రికార్డులను తహసీల్దార్ క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, స్వయంగా విద్యార్థినులతో కలసి భోజనం చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యాబోధన తీరుపై అధికారులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందించారు.
**కుస్తీ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు అభినందనలు**
పాఠశాల స్పెషల్ ఆఫీసర్ (ఎస్ఓ) ఆవుల సునీత మాట్లాడుతూ. సోమవారం హనుమకొండలోని జేఎన్ఎస్ మైదానంలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఎస్ జి ఎఫ్ ఐ అండర్17 విభాగంలో ఎ. మానస, అండర్14 విభాగంలో డి. శ్రీవిద్య, జి. మోక్షితలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వెల్లడించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినులను ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.ఇదే క్రమంలో, 9.10 తరగతిలో ఉత్తమ ప్రగతి కనబరిచిన విద్యార్థినులకు ప్రముఖ సామాజికవేత్త బట్టు సాంబయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రత్యేక అధికారి (ఎస్ఓ) ఆవుల సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రంగాపురం హెచ్ఎం యాకూబ్ రెడ్డి, నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, రంగాపురం మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న డా. బోడ అనిల్ కుమార్ నాయక్.

**నర్సంపేట వుదయం ప్రతినిధి**
**సెప్టెంబర్ 29**



నర్సంపేట మండలం ఏనుగులతండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బానోతు రవి తండ్రి సోమ్లు నాయక్ మృతి చెందిన విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి డా. బోడ అనిల్ కుమార్ నాయక్ వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సోమ్లు నాయక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బానోతు రవి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్.**
**నర్సంపేట వుదయం ప్రతినిధి**
**సెప్టెంబర్ 29:**



నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డు పరిధిలోని నాగూర్లపల్లి గ్రామంలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ 16వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.
నాగూర్లపల్లి చుట్టుపక్కల అనేక గ్రామాలు, తండాలకు కేంద్రంగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల ప్రజలు బ్యాంకింగ్ సేవల కోసం నర్సంపేట పట్టణానికి వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీంతో రైతులు, వృద్ధులు, మహిళలు, గిరిజనులు, కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, రైతులు మరియు గ్రామీణ ప్రజలకు రుణాలు, పొదుపు, ఇతర ఆర్థిక సేవలు సులభతరం అవుతాయని నవీన్ నాయక్ పేర్కొన్నారు. ఈ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సిఫారసు చేసినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రజల బ్యాంకింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాగూర్లపల్లిలో రూరల్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బానోతు నవీన్ నాయక్ కోరారు.

## నర్సంపేట, నెక్కొండ బస్టాండ్ల అభివృద్ధికి రూ.5 కోట్లు



**నర్సంపేట వుదయం ప్రతినిధి**
**సెప్టెంబర్ 29.**
నర్సంపేట, నెక్కొండ ఆర్టీసీ బస్టాండ్ల అభివృద్ధి, పునర్నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హైదరాబాద్‌లో ఆర్టీసీ ఎండీ మల్లారెడ్డిని ఆయన చాంబర్‌లో
కలిసి వినతిపత్రం సమర్పించారు. నర్సంపేట పట్టణానికి వరంగల్ నుంచి నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరుగుతోందని, ఈ రహదారి నర్సంపేట నుంచి పాకాల వరకు కొనసాగనున్న నేపథ్యంలో బస్టాండ్‌ను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన నర్సంపేట బస్టాండ్‌ను పునర్నిర్మించడంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని కోరారు.
ఎమ్మెల్యే విజ్ఞప్తిపై ఆర్టీసీ ఎండీ మల్లారెడ్డి సానుకూలంగా స్పందించి, నర్సంపేట, నెక్కొండ బస్టాండ్ల అభివృద్ధి పనులకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి, త్వరలో డీపీఆర్ రూపొందించి నిర్మాణ పనులకు మంజూరు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేముల సాంబయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల సాంబరెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల సారంగంగౌడ్, పట్టణ కమిటీ సభ్యుడు తాళ్లపల్లి శ్రీనివాస్, మండల నాయకుడు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు

**30న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి.**
**బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు.**
**నర్సంపేట వుదయం ప్రతినిధి**
**సెప్టెంబర్ 29.**




భవన నిర్మాణ కార్మికులు ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 1996 చట్టం ద్వారా కల్పించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని బి ఆర్ టి యు భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు ఆరోపించారు. ఈ నెల 30న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ నర్సంపేట పట్టణంలోని బి ఆర్ టి యు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 ఏళ్లుగా భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించి రూ.446 కోట్లను దారి మళ్లించారని ఆరోపించారు. కార్మికుల సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారానే కొనసాగించాలని, కోరారు. ఈ నెల 30న తెలంగాణ భవన్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బి ఆర్ టి యు రాష్ట్ర కమిటీ సభ్యులు కొల్లూరు లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మికులు ఓరుగంటి కుమారస్వామి, కృష్ణ పస్తం, నేరెళ్ల బిక్షం, కొరబోయిన కుమారస్వామి పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు

**ఐజేయూ పిలుపుతో దేశవ్యాప్తంగా డిమాండ్ల దినోత్సవం'**
**భూపాలపల్లిలో గాంధీ విగ్రహం వద్ద నిరసన.. కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు**
**అన్ని మండలాల జర్నలిస్టులు తరలిరావాలి**
**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్**
**జయశంకర్ భూపాలపల్లి,సెప్టెంబరు 29(వుదయం జిల్లా ప్రతినిధి):**



జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన భద్రత కోసం ఐజేయూ పిలుపు మేరకు అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం నిర్వహించనున్నట్లు టీయూడబ్ల్యూజే తెలిపింది. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు నిరసన నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, స్టేట్ హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల బెంగళూరు లో జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, చట్టపరమైన, సామాజిక సమస్యల పరిష్కారానికి 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించాలని నిర్ణయించినట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె .రాంనారాయణ తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు నిర్వహించి, కలెక్టర్లు, ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.యాజమాన్య కేంద్రీకరణ, డిజిటల్, సోషల్ మీడియా, డిజిటల్ మానిటైజేషన్, జర్నలిజం నైతిక ప్రమాణాలను దాని పరిధిలోకి తేవాలి అని విధి నిర్వహణలో భౌతిక, చట్టపరమైన, డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు జాతీయస్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకురావాలి అని జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు, వేతనాలు, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలి అని జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బంది వేతనాలను పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా సవరించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి అని ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి అని ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి, నగదు రహిత వైద్యసేవలు అందించాలి అని డిమాండ్ చేశారు.అక్టోబరు 2న జరిగే కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు, పాత్రికేయ సంఘాలు, పౌరసమాజ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం వివరాలను రాష్ట్ర కమిటీకి నివేదించనున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**ప్రమాద స్థలాలను పరిశీలించిన సీపీ శ్వేతారెడ్డి**
**వర్ధన్నపేట, రాయపర్తి సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి):**



వరంగల్ జిల్లా వర్ధన్నపేట, రాయపర్తి మండలాల పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి ఆయా ప్రమాద స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదాలు జరిగిన తీరును, రహదారి పరిస్థితులను, వాహనాల రాకపోకలను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను గుర్తించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో రహదారి భద్రతా చర్యలు, వాహనదారులకు అవగాహన, నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తరఫున సమన్వయంతో చర్యలు తీసుకుంటామని సీపీ శ్వేతారెడ్డి తెలిపారు. ఈ పరిశీలనలో వేస్ట్ జోన్ డిసిపి రాజమహేందర్ నాయక్, ఏసిపి అంబాటి నర్సయ్య, సీఐ సంజీవరావు, ఎస్ఐలు సాయిబాబా, ముత్యం రాజేందర్, రాజు, రామారావు, హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 29**
**(వుదయం ప్రతినిధి) :**



ఉర్సుగుట్టలోని ఎంజెపిటిబిసిడబ్లు రెసిడెన్షియల్ పాఠశాలలో యు పి ఎచ్ సి (ఎస్ ఆర్ ఆర్ తోట) ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి, డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ డాక్టర్ ప్రకాష్‌లతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ... కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణతో పాటు గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ వ్యాక్సిన్‌పై అవగాహన పెంచుకోవాలని కోరారు.
ఈ క్యాంప్‌లో 1415 సంవత్సరాల వయస్సు ఉన్న 51 మంది విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసి, ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్టీఈపీ పీఓ డాక్టర్ అరుణ్ జోషి, ఎస్ ఆర్ ఆర్ తోట యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అనిత, పాఠశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలి

**ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 29, వృదయం జిల్లా ప్రతినిధి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, ఆర్అండ్‌బి (R&B), రవాణా (RTO), నేషనల్ హైవేస్ (NHAI), పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో "రోడ్డు భద్రత & ప్రమాదాల నివారణ"పై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాను రోడ్డు ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని అన్నారు. శాశ్వత నివారణ: జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (Black Spots) తక్షణమే గుర్తించి రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను సరిచేయాలి. డేంజర్ జోన్లు, మలుపుల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రేడియంట్ స్టిక్కర్లు, కేట్ ఐస్ (Cat Eyes) ఏర్పాటు చేయాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, అతి వేగం (Over Speeding), డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై కఠిన తనిఖీలు చేపట్టాలి. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని, పరిమితికి మించి లోడ్ (Overloading) తో వెళ్లే వాహనాలపై భారీ జరిమానాలు విధించాలని అన్నారు. వర్షాల వల్ల రోడ్లపై ఏర్పడిన గోతులను (Potholes) తక్షణమే పూడ్చి వేయాలి. రాత్రి వేళల్లో రహదారులపై తగినంత వెలుతురు ఉండేలా వీధి దీపాల నిర్వహణను మెరుగుపరచాలి. ప్రధాన రహదారుల పక్కన అక్రమంగా పార్క్ చేసే వాహనాలపై ఆర్‌టీఓ, ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లలో విద్యార్థులకు, ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి. ఆటో, క్యాబ్, లారీ డ్రైవర్లకు సురక్షిత ప్రయాణ నియమాలపై కౌన్సెలింగ్ ఇవ్వాలని, ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేలా 108 అంబులెన్స్ సేవలను అనుసంధానించాలని, రహదారులకు సమీపంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను ఎల్లప్పుడూ అత్యవసర సేవల కోసం సిద్ధంగా ఉంచాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. ప్రతి నెలా అన్ని శాఖల అధికారులు సమావేశమై రోడ్డు భద్రత పురోగతిపై సమీక్ష జరపాలని స్పష్టం చేశారు.



జిల్లాలో ఎక్కువగా మరిపెడ, తొర్రూరు, గూడూర్, మండలలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, మరిపెడ జాతీయ రహదారి నెంబర్ 365, 563, పై సమస్యలు గుర్తించమని కేవలం మరిపెడ లో (13) మంది చనిపోయారని, అలాగే కాంపెల్లి, కందికొండ, ఉప్పరిగూడెం, నల్లెల, తొర్రూరు పాలకేంద్రం జంక్షన్, టౌన్, గూడూరు మండల కేంద్రం, భూపతిపేట, దామరవంచ, బొద్దుగొండ, వద్ద హై టెంక్షన్ వైర్ల, సమస్యలు, మహబూబాబాద్ టౌన్, బెతోల్, తల్లపుసపల్లి, కురవి ఏకవలవ్య స్కూల్, బయ్యారం జాతీయ రహదారి 930 పి, పై సాయిబాబా, టెంపుల్, సత్యనారాయణపురం, కొత్తపేట, గంధంపల్లి, లలో సమస్యల పరిష్కారం కోసం వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తగా ప్రయాణం చేసే విధంగా అవగాహన కల్పించే బాధ్యత సంబంధిత అధికారులు తీసుకోవాలని కోరారు.

రహదారులపై సంతలు,( అంగడి) నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని, హైవే పై ప్రత్యేక వాహనాలు పెట్రోలింగ్ నిర్వహించాలని, అంబులెన్స్ లు అందుబాటులోకి ఉంచుకోవాలని సూచించారు. రహదారుల వెంబడి స్థలాలను ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలని, బిల్డింగ్ పర్మిషన్లను తనిఖీ చేయాలని, అన్ని విభాగాలకు సంబంధించి రోడ్డు భద్రత అంశాలపై ఎలాంటి నిధులు అవసరమున్న వెంటనే నివేదికలు తయారు చేసి వారం రోజులుగా పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు, రోడ్డు భద్రత తదితర అంశాలపై పిల్లలు ప్రజల్లో విస్తృత అవగాహన ప్రచారం కల్పించాలని తెలిపారు, అన్ని విభాగాల సంబంధిత అధికారులు జాయింట్ యాక్షన్ ప్లాన్ ప్రకారం నివేదికలు రెడీ చేసి తీసుకోవలసిన జాగ్రత్తలపై యాక్షన్ టేకెన్ రిపోర్టు ఇవ్వాలని, జాతీయ రహదారుల వెంబడి నిబంధనల మేరకు మద్యం దుకాణాలను అనుమతి ఇవ్వాలని అన్నారు, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి పోలీసు శాఖ తరపున నిరంతర నిఘా మరియు కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై, సీట్ బెల్ట్ ధరించని వారిపై, అతివేగం (Over Speeding) మరియు మద్యం తాగి వాహనాలు నడిపే (Drunk and Drive) వారిపై రాజీ లేని తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులతో పాటు వారి తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే (Overloading) లారీలు, ట్రాక్టర్లు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని, అలాంటి వాహనాలపై భారీ జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. రహదారుల పక్కన, జాతీయ రహదారులపై అక్రమంగా వాహనాలను నిలిపివేస్తే RTO మరియు ట్రాఫిక్ పోలీసులు వెంటనే క్రేన్ల సహాయంతో తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

డ్రైవర్లను సమూహాలుగా చేసి వారి ప్రవర్తనలో మార్పు వచ్చేలా, రోడ్డు నియమాలు పాటించేలా పోలీసు స్టేషన్ల వారీగా ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పీడీ పురుషోత్తం, ఆర్ అండ్ బి ఈఈ రాజు, డీఎస్పీ తిరుపతి రావు, డిఆర్ఓ నాగలక్ష్మి ,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్, నేషనల్ హైవే పిడి,పిఆర్, ఆర్ అండ్ బి, ఈ ఈ లు, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమేష్, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ, సంక్షేమ శాఖ అధికారులు, ఆర్సిఓ లు, ఇంటర్ మీడియట్ అధికారి మదర్, ఎక్సైజ్, పోలీస్, అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ రేవంత్, సంబంధిత అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి నల్లా నీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యం

**మిషన్ భగీరథ ఏఈ ప్రభావతి**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 29 ( వృదయం ప్రతినిధి. )**



చెన్నారావుపేట మండల కేంద్రంలో నీ పాత మగ్గంపురం, గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని నల్లా ద్వారా అందించడమే మిషన్ భగీరథ ప్రధాన ఉద్దేశమని మిషన్ భగీరథ ఏఈ ప్రభావతి అన్నారు. మంగళవారం పాత మగ్గంపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని గ్రామంలో తాగునీటి సరఫరా, నిర్వహణకు సంబంధించిన అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఏఈ ప్రభావతి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి నల్లా ద్వారా నీరు సక్రమంగా అందేలా గ్రామ స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నీటి సరఫరాకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవడంతో పాటు, మిషన్ భగీరథకు సంబంధించిన 8 రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్లలో నీటి సరఫరా, నిర్వహణ తదితర వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయడం ద్వారా సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. గ్రామంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా, సక్రమంగా తాగునీరు అందేలా గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉప సర్పంచ్ అలవాల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ కుమారి, వార్డు సభ్యులు, కొయ్యల స్వప్న, నాంపల్లి సంపత్, కట్టురి లక్ష్మణాచారి ధోనికెలా రాజమతా జన్ను రమేష్ పఠాన్ హసీనా,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ హాస్టల్‌లో ఎమ్మార్వో ఆకస్మిక తనిఖీ..

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- పర్వతగిరి , తహసీల్దార్ టీ. వెంకటస్వామి

**పర్వతగిరి , సెప్టెంబర్ 29 ( వృదయం ప్రతినిధి ):**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్‌ను తహసీల్దార్ వెంకటస్వామి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వంటగది, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని తహసీల్దార్ స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టీలు, స్టాక్ రిజిస్టర్లతో పాటు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్, సిబ్బందికి సూచించారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. తనిఖీలో రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ ల కదలికల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలి

**కాళేశ్వరం జోన్-I డీఐజీ అంబర్ కిషోర్ ఝా**

**మహాదేవపూర్: సెప్టెంబర్ 29(వృదయం ప్రతినిధి)**



రౌడీషీటర్ ల కదలికల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలి అని కాళేశ్వరం జోన్–I డీఐజీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ ను మంగళవారం కాళేశ్వరం జోన్–I డీఐజీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు.అనంతరం ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్ వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా నమోదయ్యే నేరాలు,గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతల పరిస్థితి, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని బాధితులు,ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీట్లో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించిన డీఐజీ, రాష్ట్ర సరిహద్దు పోలీస్‌స్టేషన్ కావడంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవిసేవాదళ్ ఉపాధ్యక్షులుగా గోపారపు రామ ఉపేందర్

**తొర్రూర్ సెప్టెంబర్ 29(వృదయం ప్రతినిధి):**



2026,2028 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ నూతన,కార్యవర్గాన్ని ,హైదరాబాదులోని ఖైరతాబాద్ లో గల చింతల్ బస్తీ కార్యాలయంలో మహాసభఅధ్యక్షులు .అమరవాది.లక్ష్మీనారాయణ,అధ్యక్షతన వాసవి సేవాదళ్ చైర్మన్ మహంకాళి. విజయ్ కుమార్ తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన గోపారపు రామా ఉపేందర్ ను నియమించి ప్రమాణ స్వీకారం చేయించారు..ఈకార్యక్రమంలో భాగంగా వాసవి సేవాదళ్ రెండు సంవత్సరాల కాల పరిమితికి గాను వారి విశష్ట సేవలు వాసవి క్లబ్ మరియు ఆర్య వైశ్యసంఘాల,అభివృద్ధికి గాను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా ,నియమించడం జరిగిందని సేవాదళ్ చైర్మన్ మహంకాళి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గోపారపు రామ ఉపేందర్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాపై నమ్మకంతో నాకి పదవి ఇచ్చిన మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గారికి, చైర్మన్ మహంకాళి విజయ్ కుమార్ ,, మరియు ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ ప్రొద్దుటూరు గౌరి శంకర్ మరియు మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.. అంతేకాకుండా ఈ రెండేళ్ల పదవి కాలంలో రాష్ట్ర కార్యవర్గ పెద్దల ఆదేశాలను అనుసరిస్తూ నాతోటి, వైశ్యసహచర,మిత్రులను సమన్వయం చేసుకుంటూ నా సేవలను విస్తృతం చేస్తూ సేవాదళ్ పేరు ప్రతిష్టను మరింత ఇనుమడింప చేస్తానని ఆర్య వైశ్యుల అభివృద్ధి కొరకు తోడ్పాటునందిస్తాన తెలిపారు.

## జవాబుదారీతనంతో పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**భూపాలపల్లి: సెప్టెంబర్ 29(వృదయం విలేకరి)**



జవాబుదారీతనంతో పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు తనిఖీలో భాగంగా మంగళవారం మహముత్తారం పోలీస్ స్టేషన్, కాటారం సర్కిల్ కార్యాలయాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్ అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన సమర్థవంతమైన జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా సీసీటీఎన్ఎస్ 2.0, ఈ సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా సేవలందించాలని ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జునరావు, ముత్తారం ఎస్ఐ రమేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా సంకట చతుర్థశి పూజలు

**నర్సంపేట వృదయం ప్రతినిధి సెప్టెంబర్ 29**



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సంకట చతుర్థశి పూజలను ప్రతినెల భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణపతి స్వామిని ప్రార్థిస్తున్నారు. ప్రతి నెల సంకటహర చతుర్థి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముందుగా ఆలయాన్ని శుద్ధి చేసి, గణపతి స్వామికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ, పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. అనంతరం గణపతి అష్టోత్తర శతనామావళి, సంకటహర చతుర్థి పూజా విధానంతో స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేస్తున్నారు. సంకట చతుర్థి రోజున గణపతి స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలు తొలగి, కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా కుటుంబ శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతానం, విద్యాభివృద్ధి తదితర కోరికలు నెరవేరాలని కోరుతూ భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి నెల జరిగే ఈ పూజా కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందడంతో పాటు ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంటోంది. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి నెల సంకట చతుర్థి పూజలను భక్తుల సహకారంతో మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభిషేక దాతలుగా వనమ కళ్యాణి నగేష్, ఇరుకుల్లా రజిత శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.



## పల్లె దవాఖానాలకు జాతీయస్థాయి గుర్తింపు సాధించే దిశగా చర్యలు

**భూపాలపల్లి: సెప్టెంబర్ 29(వృదయం విలేకరి)**

జాతీయ నాణ్యత ప్రణాళిక కార్యక్రమంలో జాతీయస్థాయి గుర్తింపు పొందే లక్ష్యంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 23 పల్లె దవాఖానాలను నామినేట్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పల్లె దవాఖానాల్లో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు, నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పల్లె దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంతో పాటు, నాణ్యతా ప్రమాణాలను పాటించే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ, జిల్లాలోని 23 పల్లె దవాఖానాలకు జాతీయస్థాయి గుర్తింపు సాధించే దిశగా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య సిబ్బంది నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీవోలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దేవేందర్, డాక్టర్ సందీప్, డాక్టర్ నాగరాణి, డీపీఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యేను కోరిన రైతులు**

**తొర్రూరు సెప్టెంబర్ 29 (వృదయం ప్రతినిధి):**



మండలంలోని కంటాయపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు కోరారు.ఈ మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కంటాయపాలెం గ్రామంలో 600 ఎకరాల్లో వరి సాగవుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోవడంతో దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు.గతంలో ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు చేసే వారని గత రెండేళ్లుగా కొనుగోలు చేయడం నిలిపి వేశారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులు పండించిన పంట పక్కదారి పట్టకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వం సమీకరిస్తున్నట్లు తెలిపారు.ధాన్యాన్ని నిర్ణీత తేమశాతం వచ్చేవరకు ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.సాధారణ రకం ధాన్యానికి క్వింటాలు రూ.2,441, గ్రేడ్–ఏ రకానికి రూ.2,461 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందన్నారు. అర్హత కలిగిన సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ వర్తిస్తుందని,

దీంతో సన్న రకం గ్రేడ్–ఏ ధాన్యానికి క్వింటాల్ కు రూ.2,961 వరకు లభించనుందన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు మోడం వెంకన్న, ఏ. శ్రీనివాస్, రైతులు శ్రీధర్, కృష్ణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియంకు మహార్దశ

**నర్సంపేట మినీ స్టేడియం అభివృద్ధి కోసం రూ.2.50 కోట్లు కావాలని మంత్రి వాకాటి శ్రీహరిని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట వృదయం ప్రతినిధి సెప్టెంబర్ 29**



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మినీ స్టేడియం అభివృద్ధికి రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన మంత్రి స్టేడియం మౌలిక వసతుల అభివృద్ధి, జిమ్ ఏర్పాటుతో పాటు ఇతర అభివృద్ధి పనులకు రూ.2.50కోట్లు మంజూరు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. నిధులు మంజూరైతే స్టేడియంలో క్రీడాకారులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల సాంబరెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల సారంగం గౌడ్, పట్టణ కమిటీ సభ్యుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాలం విజయ్ కుమార్, మండల నాయకుడు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికపై సర్పంచుల సమక్షంలో జలసిరి పోస్టర్ ఆవిష్కరణ



- ప్రతి గ్రామములో ముఖ్య ప్రాధాన్యత పనులు చేపట్టాలి
- వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలో భాగంగా రిసోర్స్ మ్యాప్, సోషల్ మ్యాప్ వేసి పనులు గుర్తించాలి
- పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్

**పర్వతగిరి , సెప్టెంబర్ 29 ( వృదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండలం 33 గ్రామ పంచాయతీలలో గ్రామాల ప్రజల అవసరాల మేరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్‌లో భాగంగా గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించేందుకు రిసోర్స్ మ్యాప్ (Resource Map), సోషల్ మ్యాప్ (Social Map) తయారు చేయాలని సర్పంచులకు , కార్యదర్శులకు శిక్షణ ఎంపీడీవో సమావేశ హాల్లో అవగాహన ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ కల్పించారు. అనంతరం సర్పంచుల సమక్షంలో జలసిరి పోస్టర్ను ఎంపీడీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా గ్రామాల ప్రజల అవసరాల మేరకు ప్రాధాన్యత క్రమంలో గ్రామాల అభివృద్ధి మేరకు పనులు చేపట్టాలని తెలుపుతూ వి బి జి రామ్ జీ పథకంలో 375 రకాల పనులలో మొదట ప్రాధాన్యత క్రమంలో రిసోర్స్ మ్యాప్ ద్వారా గ్రామంలో ఉన్న నీటి వనరులు, చెరువులు, కుంటలు, కాలువలు, వ్యవసాయ భూములు, ప్రభుత్వ స్థలాలు, రహదారులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇతర మౌలిక వసతులు వంటి వనరులను గుర్తించి మ్యాప్‌లో పొందుపరచాలన్నారు. అదేవిధంగా సోషల్ మ్యాప్ ద్వారా గ్రామంలోని కుటుంబాల వివరాలు, నివాస ప్రాంతాలు, సామాజిక వర్గాలు, పేద కుటుంబాలు, మహిళా సంఘాలు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర ముఖ్య సామాజిక వివరాలను గుర్తించి గ్రామ అవసరాలను అంచనా వేయాలి. అన్ని గ్రామాల్లో 2 రోజుల్లో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఈ మ్యాప్‌లను రూపొందించి గ్రామంలో ఉన్న వనరులు, అవసరాలను సమగ్రంగా గుర్తించి VB G RAM G పథకం లో ఎక్కువ సంఖ్యలో పనులు ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేయాలని ఎంపీడీఓ తెలిపారు. ఎంపీవో శేషు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ సిబ్బంది, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు సమన్వయంతో రిసోర్స్ మ్యాప్, సోషల్ మ్యాప్‌లను పూర్తి చేసి, వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ రూపకల్పనలో చురుకుగా పాల్గొనాలని ఎంపీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ,ఈసీ , సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ ఢీకొని విశ్రాంత ఉద్యోగి మృతి

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 29 (వృదయం ప్రతినిధి) :**

హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 74 ఏళ్ల విశ్రాంత ఆయుర్వేద ఉద్యోగి మృతి చెందారు. హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం..ఎల్కతుర్తికి చెందిన సందెల మాణిక్యం తన టీవీఎస్ జూపిటర్ స్కూటీపై హన్మకొండకు వెళ్లి తిరిగి వస్తుండగా ఎల్లాపూర్ వద్ద ప్రమాదం జరిగింది. ఎల్కతుర్తి నుంచి హన్మకొండ వైపు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి స్కూటీని ఢీకొట్టాగ తీవ్రంగా గాయపడిన మాణిక్యం అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య కృప జాకబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు ట్యాంకర్ డ్రైవర్ జరీ అహ్మద్‌పై బీఎన్ఎస్ సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మోదీపై, హిందూ దేవతలపై వ్యాఖ్యలు సహించం

**పరకాల సెప్టెంబర్ 29 (వృదయం ప్రతినిధి):**



ప్రధాని నరేంద్ర మోదీపై, హిందూ దేవతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పరకాల మార్కెట్ సర్కిల్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా గాజుల నిరంజన్ మాట్లాడుతూ.. ప్రధానిపై రాజకీయ విమర్శలు చేయడం వేరని, అయితే కోట్లాది మంది హిందువులు ఆరాధించే శ్రీరాముడు, పరమశివుడు వంటి దేవతలను రాజకీయ వ్యాఖ్యలకు ముడిపెట్టి మాట్లాడటం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడే ప్రతి మాటకు బాధ్యత ఉంటుందని, ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ సంయమనం పాటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరకాల కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మాజీ అధ్యక్షులు మార్త బిక్షపతి, కానుగుల గోపీనాథ్, కార్యదర్శి దారుణ సునీల్, కుమార్, ఆకుల రాంబాబు, ఓబీసీ మండల అధ్యక్షుడు పైండ్ల రంజిత్ కుమార్, బీజేవైఎం నాయకులు కక్కురాజు, కొలనుపాక రేవంత్, సిద్దు, బూత్ అధ్యక్షులు పిట్ట కిషోర్, దామ సతీష్, కాగితపు చంద్రమోహన్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో ఘనంగా సృజనాత్మక పోటీలు

**'నరేంద్ర మోదీ–నేటి భారతం' అంశంపై విద్యార్థుల అద్భుత ప్రతిభ**

**నర్సంపేట వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 29.**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రాయింగ్, స్పీచ్ పోటీలను బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవా సంకల్ప్ అభియాన్ వరంగల్ జిల్లా కన్వీనర్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. నరేంద్ర మోదీ–నేటి భారతం' అనే అంశంపై విద్యార్థులు తమ సృజనాత్మకతను డ్రాయింగ్‌లు, ప్రసంగాల ద్వారా చాటుకున్నారు. దేశ అభివృద్ధి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, చంద్రయాన్ విజయాలు, యువతకు అందుతున్న అవకాశాలు తదితర అంశాలను తమ చిత్రాల్లో, ప్రసంగాల్లో ప్రతిబింబించారు. ఈ సందర్భంగా డా. రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచే దేశం గురించి ఆలోచించే అలవాటు పెంచుకోవాలని అన్నారు. చదువుతో పాటు సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని భవిష్యత్తులో దేశ సేవకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డా. రాణా ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాశికంటి రమేష్, నియోజకవర్గ నాయకుడు జూలూరు మనీష్ గౌడ్, పార్లమెంట్ కో–కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి,



మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విష్ణుష్ గౌడ్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్, నాగేంద్ర బాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్రచారి, చేను నరేష్, అజీమ్ పాషా, రాజు, కొండ్రా తరుణ్ సాయి, సంగెపు తేజా, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీసా పేరుతో రూ.83 లక్షల మోసం



**ఫేక్ ఆఫర్ లెటర్లు.. నకిలీ హెచ్‌ఆర్‌లతో బురిడీ**

**పర్వతగిరి , సెప్టెంబర్ 29 ( వుదయం ప్రతినిధి ):**

యూకేలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ వ్యక్తిని నమ్మించి సుమారు రూ.83 లక్షలు వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకుని మోసం చేసిన కేసులో మార్క శివకుమార్‌ను పర్వతగిరి పోలీసులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు గతంలో ప్రైవేట్ సంస్థల్లో పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించుకుని బాధితుడికి రాక్‌స్పేస్ టెక్నాలజీలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. నకిలీ ఆఫర్, జాయినింగ్ లెటర్లను సృష్టించడంతోపాటు కునాల్ సింగ్, రాఘవ్, ఆశిష్ సోలంకి పేర్లతో వేర్వేరు సిమ్‌లను ఉపయోగించి వాట్సాప్‌లో సంభాషించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నకిలీ హెచ్‌ఆర్ వాయిస్ మెసేజ్‌ల కోసం ఎలెవన్‌ల్యాబ్స్ యాప్‌ను కూడా ఉపయోగించినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి నుంచి తీసుకున్న డబ్బులో కొంత మొత్తాన్ని ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పోగొట్టుకున్నట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడి నుంచి రెండు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్లలోని వాట్సాప్ చాట్లు, ఈమెయిల్ వివరాలు, బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన సమాచారాన్ని పరిశీలించి స్క్రీన్‌షాట్లను పెన్‌డ్రైవ్‌లో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిఎసిఎస్ చైర్మన్లను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానం



**పర్వతగిరి శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు**

**పర్వతగిరి , సెప్టెంబర్ 29 ( వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం నూతనంగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన వరంగల్ జిల్లా పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్ అత్తి కుమారస్వామి నూతనంగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పర్వతగిరి శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గరుగు రాజు, ఎరసాని సారయ్య, జంగ కుమార్, మట్ట పెద్ద కుమార్, జంగ లింగమూర్తి, సకినాల వెంకన్న,

జంగ మల్లేశం, గొలుసుల సుధాకర్, జంగ వీరమల్లు, ఆదోండ బిక్షపతి, ముక్కెర సుధాకర్, మధుగాని శ్రీకాంత్, జంగ శ్రీశైలం, ఎరసాని అశోక్, మట్ట సతీష్, జంగ సాంబయ్య, రామసాని సాయిలు, ఇది గాని సంతోష్, బిక్షపతి, మార్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**తొర్రూరు సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి):**

ప్రధాని నరేంద్ర మోదీపై, బీజేపీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను నిరసిస్తూ తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. రేవంత్ రెడ్డి ఆధారాలు లేకుండా ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ నాయకులు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియపై రాజకీయ ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు ఆయన దిష్టిబొమ్మను ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఆరోపణలు చేయకుండా, ఎన్నికల ప్రక్రియపై ఉన్న సందేహాలు ఉంటే ఎన్నికల సంఘం ముందు ఆధారాలతో ఫిర్యాదు చేయాలని బీజేపీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గట్టు రాంబాబు గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలుపుల శంకర్ జిల్లా నాయకులు నడిగడ్డ సందీప్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి యాకన్న వెలగపూడి శోభారాణి గట్ల భరత్ గంధం రాజు తూర్పాటి విశాల్ గుండా సురేష్ నిమ్మల సంపత్ భాస్కర్ గుగులోతు ధరావత్ తేజస్ డీజే వైఎం కాగు నవీన్ నూకల నవీన్ శీలం శ్రీనాథ్ శ్రీనివాస్ చారి తాడిశెట్టి నవీన్ కొండపల్లి శ్రీనివాస్ నిరుగొండ అనిల్ తూర్పాటి వెంకటేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి మోడల్ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ శంకర్ నాయక్

**పర్వతగిరి , సెప్టెంబర్ 29( వుదయం):**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల విద్యాలయాన్ని మండల ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 10, 11, 12 తరగతుల విద్యార్థినులతో మాట్లాడి బోధన విధానం , భోజనం సౌకర్యం ల గురించి అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ మెనూ ప్రకారం క్రమం తప్పకుండ విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం అందించాలని తెలిపారు. పదో తరగతి అనంతరం ఎంచుకోవాల్సిన కోర్సులు, కెరీర్ గైడెన్స్, భవిష్యత్ లక్ష్యాల సాధనపై విద్యార్థినులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణతో పాటు పలు రికార్డులను ఎంపీడీఓ క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, స్వయంగా విద్యార్థినులతో కలసి భోజనం పరిశీలించినారు.పాఠశాల నిర్వహణ, విద్యాబోధన తీరుపై అధికారులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందించారు.కార్యక్రమంలో కళాశాల హాస్టల్ వార్డెన్ గౌతమి ,హాస్టల్ , సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# వడ్లకొండలో ఘనంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాండ్ పేరెంట్స్ డే..

- **వయోవృద్ధుల గౌరవమే మన బాధ్యత**
- **ఐసీడిఎస్ సూపర్వైజర్ స్వరూప రాణి**

**పర్వతగిరి ,సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి):**



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పర్వతగిరి మండలం వడ్లకొండ అంగన్‌వాడీ కేంద్రం 2 లో గ్రాండ్ పేరెంట్స్ డే ముఖ్య అతిథిగా ఐసీడిఎస్ సూపర్వైజర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్న వయోవృద్ధులను ఆహ్వానించి అందరికి పుష్ప గుచ్చం అందించి అందరిని సంతోష పార్చారు. ఐసీడిఎస్ సూపర్వైజర్ స్వరూప రాణి వారితో మాట్లాడుతూ.. పిల్లలుమమేకమయ్యేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.తరాల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడంతో పాటు వయోవృద్ధులకు గౌరవప్రదమైన జీవితం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అవగాహన కల్పించిన్నారు.పిల్లలు, వయోవృద్ధులతో చిన్నచిన్న ఆటలు, వివిధ ఆక్టివిటీస్ నిర్వహించి ఆనందకర వాతావరణం కల్పించారు.తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టంపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు .వయోవృద్ధులకు ఎలాంటి సహాయం లేదా సమస్య ఎదురైనా టోల్‌ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. వయోవృద్ధుల గౌరవం, సంరక్షణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కోదాటి లక్ష్మి , ఆయా స్వరూప , జుట్టుకొండ కోటి, సత్తయ్య, గన్నే సాయిలు , నట్టే కొమ్మురమ్మ , ఊరుగొండ లలిత , కొంగ ఎల్లమ్మ , కొంగ గణేశ్వరి పుష్పలత , పొడిశెట్టి అనిత , మల్యాల స్వప్న , సముద్రాల రజిత , జుట్టుకొండ రమ్య , కన్నె లక్ష్మి , ఊరుగొండ నిర్మల , శిరంశెట్టి బాణమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 13 నుంచి నిరవధిక సమ్మె

**ధర్మసాగర్ సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి)**

ఈరోజు ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎన్ హెచ్ ఎం జేఏసీ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, డియ్యం& హెచ్ ఓ కు నిరవధిక సమ్మె నోటీసు అందజేశారు. తెలంగాణలోని సుమారు 17,000 మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు రెగ్యులరైజేషన్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి, 5% ఇన్‌క్రిమెంట్, 8% లాయల్టీ బోనస్, 100% గ్రాస్ జీతం అమలు చేయాలని కోరారు. మాతృత్వ సెలవులు, ఇన్సూరెన్స్, సర్వీస్ కంటిన్యుయేషన్, ఆర్ ఓ పి తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జీతాలను ప్రతి నెల సకాలంలో చెల్లించడంతో పాటు కేడర్ వారీగా వేతనాల్లో జరుగుతున్న అసమానతలను తొలగించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజారోగ్య సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం ఇకపై ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే ఎన్ హెచ్ ఎం జేఏసీ తో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. డిమాండ్లు పరిష్కారం కానిపక్షంలో 2026 అక్టోబర్ 13 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. మహేందర్ రావు పుట్ట, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి. రుక్మద్దీన్, రాష్ట్ర కోశాధికారి & సోషల్ మీడియా ఇంచార్జి మొగిలి నరేష్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ తదితర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై సమగ్ర శిక్షణ

**జల సంరక్షణకు ప్రాధాన్యం.. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి**

**రాయపర్తి సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి):**



మండల కేంద్రంలోని రైతు వేదికలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక (VGPP) తయారీ విధానంపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించి ప్రణాళికలో పొందుపరిచే విధానంపై అధికారులు అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరత, వాతావరణ మార్పుల పరిస్థితులను ఎదుర్కొనేందుకు జలసిరి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ ఇంకుడు గుంతలు, పొలానికి పంటకుంటలు, ఊరికి ఊటకుంటలు, ఎండిపోయిన బోర్లకు బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, సామూహిక ఇంకుడు గుంతలు వంటి జల సంరక్షణ చర్యలను VGPPలో చేర్చే విధానాన్ని వివరించారు.అదేవిధంగా గ్రామపంచాయతీ భవనాలు, వివో భవనం, గ్రంథాలయం, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదులు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్, మరమ్మతులు తదితర అన్ని రకాల మౌలిక వసతుల అవసరాలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, డీఈ, ఏఈ, ఎంపీవో, ఏపీవో, ఈసీ, టీఏలతో పాటు మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# వావిలాకు కషాయంతో చీడపీడలకు చెక్

**సహజ వ్యవసాయంతో పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి: ప్రజ్వల్ సంస్థ**

**పర్వతగిరి , సెప్టెంబర్ 29 ( వుదయం ప్రతినిధి ):**

ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని ప్రజ్వల్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి సూచించారు. బూరుగుమల్ల గ్రామంలో బీసీఐ, ఆర్‌ఏ రైతులతో కలిసి వావిలాకు కషాయం తయారీ విధానంపై అవగాహన, ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎలికట్టే కృష్ణవేణి సహకారంతో ప్రజ్వల్ సంస్థ పర్వతగిరి పీయూ మేనేజర్ గటిక మృదుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇన్నారెడ్డి మాట్లాడుతూ.. వావిలాకు కషాయం, వేప కషాయం వంటి సహజసిద్ధ పద్ధతులను రైతులు వినియోగించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు. కషాయాల పిచికారీతో పంటకు మేలు చేసే మిత్ర పురుగులకు నష్టం కలగకుండా, పంటను నష్టపరిచే కీటకాలను కొంతవరకు నియంత్రించవచ్చని తెలిపారు. పీయూ మేనేజర్ గటిక మృదుల మాట్లాడుతూ "రసాయనాలు వద్దు.. కషాయాలు ముద్దు" అనే నినాదంతో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. సర్పంచ్ ఎలికట్టే కృష్ణవేణి మాట్లాడుతూ రైతులు, మహిళలు, యువతకు వావిలాకు కషాయం తయారీపై అవగాహన కల్పించిన ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో రైతులు, మహిళలు, యువకులు, పంచాయతీ కార్యదర్శి, ప్రజ్వల్ సంస్థ సీనియర్ సామాజిక కార్యకర్తలు గడ్డం యాకయ్య, వెంకన్న, స్కైలాబ్ బాబు, బద్రునాయక్, సుజాత, మౌనిక, కోమల, సతీష్, రాజు, మమత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.58 కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో సుమారు రూ.1.58 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ , సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. 1వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, స్థానిక కౌన్సిలర్ అఫ్జల్ బేగం తాజ్ బాబా గారు సమస్యను ఎమ్మెల్సీ దండే విఠల్ , ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ,కగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,అధికారులు,మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కళాశాల విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలి



- **కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ**
- **రాష్ట్రవ్యాప్తంగా 430 కళాశాలలో దుస్తుల పంపిణీ**
- **విద్యార్థులకు దుస్తుల పంపిణీలో జిల్లాలో మన కళాశాల రెండవది**
- **ఘనంగా ప్రెషర్స్ డే కార్యక్రమం**
- **ఇంటర్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్**

**ఖానాపురం, సెప్టెంబర్ 29 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోనే విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలో రాణించినప్పుడే విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారని ఇంటర్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ కళాశాల విద్యార్థులకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రెషర్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్ విద్యాధికారి పాల్గొని ప్రభుత్వ నుండి విద్యార్థులకు మంజూరైన ఏకరూప దుస్తులను కళాశాల విద్యార్థులకు ఇన్చార్జి ప్రిన్సిపాల్తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యాధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర వ్యాప్తంగా 430 ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేయగా మన జిల్లాలోని మన కళాశాల రెండవదని తెలుపుతూ, విద్యార్థులు ఆట పాటల్లో రాణించడానికి స్నేహ భావాన్ని పెంపొందించడానికి ఫ్రెషర్స్ డే కార్యక్రమాలు తోడ్పడుతాయని అన్నారు. అలాగే అక్టోబర్ లో నిర్వహించే అర్ధవార్షిక పరీక్షల్లో మంచి ప్రతిభ కనబర్చాలని కళాశాల విద్యార్థులకు తెలుపుతూ, అంతర్గత మూల్యాంకనంకు సైతం మార్కులున్నందున సిలబస్ ప్రాక్టికల్స్ పై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు అందిస్తున్న ఏకరూప దుస్తులతో విద్యార్థులందరూ ఓకే డ్రెస్ కోడ్ లో ఉంటారని విద్యార్థులలో ఉండే తారతమ్యాలు తొలగిపోయి విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెడతారని తెలుపుతూ, గతంలో కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్ షూ బ్యాగులు ఇచ్చారని ప్రస్తుతం ఈ సంవత్సరం యూనిఫాం ఇవ్వడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు అదనపు భారం తగ్గనున్నట్లు అవుతుందని తెలిపారు. అనంతరం ఇంటర్ విద్యాధికారిని శాలువాతో ఘనంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ సదానందం, సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, ఏఎంసీ చైర్మెన్ మమత, లైబ్రేరియన్ సుధీర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పరాచకపు సదానందం, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాటర్ ప్లాంట్ వద్ద 'ఇంకుడు గుంత' తప్పనిసరి

**మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్**

**ఆదిలాబాద్ (వుదయం ప్రతినిధి) సెప్టెంబరు 29:**



మినరల్ వాటర్ ప్లాంట్ల నుంచి వెలువడే వ్యర్థ జలాలను వృథాగా వదలకుండా, భూగర్భ జలాల పెంపునకు వినియోగించాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ సూచించారు. ప్రతి ప్లాంట్ వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి, వ్యర్థ నీటిని భూమిలోకి మళ్లించాలని ఆమె స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పురపాలక శాఖ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో నీటి వినియోగంపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. రానున్న ఎండాకాలంలో నీటి కొరత ముప్పును తప్పించేందుకు ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాల పరిరక్షణలో ప్రతి ప్లాంట్ యజమాని భాగస్వామి కావాలని, భవిష్యత్ అవసరాల కోసం నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పురపాలక అధికారులు, సిబ్బంది మరియు వాటర్ ప్లాంట్ల యజమానులు పాల్గొన్నారు.



# రెస్టారెంట్, బార్ లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్. జయశ్రీ**

**నర్సంపేట వుదయం ప్రతినిధి సెప్టెంబర్ 29**

నర్సంపేట మున్సిపల్ పరిధిలో రిటైల్ రెస్టారెంట్ , బార్ సంస్థలను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు ఫారమ్–2బి లైసెన్సుల జారీకి అర్హులైన వ్యక్తులు, వ్యాపార సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్. జయశ్రీ తెలిపారు. అర్హత కలిగిన వారు రూ.1,00,000 డీడీ/చలాన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సెప్టెంబర్ 28, 2026 నుంచి అక్టోబర్ 12, 2026 వరకు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు వరంగల్‌లోని డీపీఈఓ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఎంపికకు సంబంధించిన లాటరీ డ్రాను అక్టోబర్ 16, 2026న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# ఎస్పీని సన్మానించిన హిందూ ఉత్సవ సమితి

**ఆదిలాబాద్, సెప్టెంబరు 29 (వుదయం ప్రతినిధి):**

గణపతి నవరాత్రి, నిమజ్జన ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా పోలీసు శాఖకు హిందూ ఉత్సవ సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌ను శాలువాతో సన్మానించి, గణపతి చిత్రపటాన్ని అందజేశారు. డీజేలకు దూరంగా ఉంటూ సంప్రదాయ వాయిద్యాలతో ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించిన గణపతి కమిటీలను ఎస్పీ అభినందించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు మహిళలు, చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసులు అందించిన సేవలను సమితి సభ్యులు కొనియాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేణికుంట రవీందర్, ఉపాధ్యక్షులు సామనపల్లి నర్సింలు, సురేష్ పాడ్వాల్, మహిపాల్, ఎన్నావర్ రాజు, సుభాష్ ఉరాడే, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

